ప్రకటన

ప్రఖ్యాత బొంబాయి "దస్తూర్" వారు విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్లీడర్లకు, మెడికల్ వారికి సెంట్రల్ రైల్వే ఉద్యోగులకు చశ్వారము మొదలైన నేత్ర రోగముల చికిత్సలో సరియైన సులోచనములకు ప్రత్యేక కన్సెషను ఇప్పుడు ఇస్తున్నారు.

గమనిక - సులోచనములకు ఆర్డరుఇచ్చిన వారికి పరీక్షారుసుం లేదు

"దస్తూర్" ఆప్టిక్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్.

87-డి సరోజినిదేవిరోడ్, సికింద్రాబాదు ఫోన్ 61186.



సంపుటము 11, సంచిక 152 RegdH 45. Estd, 1925.

# గోలకొండపత్రిక

హైదరాబాద్ బుధవారం 9 - 6 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయా పైసలు


100611

## హెల్సింకిలో భారత ప్రధాని నెహ్రూ

హెల్సింకి, జూన్ 18 భారత ప్రధాని నెహ్రూ డెన్మార్క్ పర్యటనను ముగించుకొని కోపెన్ హేగన్‌నుండి నేటిఉదయం యిక్కడికి వచ్చారు ఫిన్లండ్ ప్రభుత్వాధికారులు తదితరులు ఘన స్వాగతమిచ్చారు శ్రీ నెహ్రూ ప్రధాని, డా॥ జోహన్స్ సుక్సేలెనెన్‌ను కలుసుకొని మాట్లాడారు ప్రెసిడెంట్ ఉర్హో కెక్కోనెన్ నెహ్రూ గౌరవార్థం విందు చేశారు మధ్యాహ్నం శ్రీ నెహ్రూ ఫిన్లండ్ పార్లమెంట్‌ను సందర్శించారు ఇండియా ఫ్రెండ్స్ సొసయిటీ హెల్సింకి రెస్టారెంట్‌లో గొప్ప విందుచేసింది రాత్రి ప్రధాని సుక్సేలెనెన్ నెహ్రూ గౌరవార్థం విందు చేశారు

# జులై 1 వరకు కూడ పాఠశాలలూ, కళాశాలలూ తెరవరాదు

## కృష్ణా పుష్కరం సందర్భంగా ఫ్లూ పెరిగిపోతుందా?

### విజయవాడలో ఇన్‌ఫ్లూయెంజా పరిస్థితి: వ్యాధి సోకనియిండ్ల సంఖ్య పరిమితం

(మా ప్రత్యేక విలేఖరి)

విజయవాడ, జూన్ 18

విజయవాడలో ఇన్‌ఫ్లూయెంజా విపరీతంగావ్యాపిస్తున్నది. రోజు రోజుకు అనేక వందల కొత్త రోగులు తయారవుతున్నారు. ఈ పరిస్థితులలో వ్యాధి వ్యాపకానికి మరింత దోహదంచేసే కృష్ణా పుష్కరం జరగకుండా నిరోధించడం శ్రేయస్కరమనే అభిప్రాయం సర్వత్రా వినవస్తున్నది.

మా విలేఖరి కలుసుకొన్న ప్రముఖ డాక్టర్లు అందరూ తమకు వస్తున్న కేసులలో 90 నుండి 95 శాతం ఇన్‌ఫ్లూయెంజా కేసులేనని, తమ రోగుల సంఖ్య లోగడకంటె యిప్పుడు అనేక రెట్లు పెరిగిందని పేర్కొన్నారు చాల మంది డాక్టర్లదగ్గరరోగులు క్యూలలో నిలబడి ఉంటున్నారు

ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి గ్రస్తుడు లేని యిండ్లు బహుకొద్ది అనీ కొన్ని యిండ్లలో మొత్తం కుటుంబ సభ్యులంతా వ్యాధితో బాధపడుతున్నారనీ ఒక డాక్టర్ చెప్పారు

యా [redacted] ఆసక్తి పుష్కరాలు జరగకుండా చేయడంగాని లేక యెక్కువ మంది ప్రజలు రాకుండా నిరోధించడముగాని చేసినయెడల బాగుండగలదని రాజకీయ వేత్తకూడ అయిన ఒక డాక్టర్ యీ వ్యాధి నిరోధానికి తగు చర్యను సూచించుమనగా చెప్పారు

పుష్కరాన్ని పూర్తిగా నిరోధించడము సాధ్యంకాదనీ, అయితే పుష్కరం సందర్భంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ప్రదర్శనాన్ని రద్దుచేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందనీ కొందరు సూచించారు

ఏలూరులో

ఏలూరు, జూన్ 18 ఇప్పటికి ఏలూరులో సుమారు 400 మందికి ఇన్‌ఫ్లూయెంజా సోకింది అయితే యీ విషయాన్ని స్థానిక ప్రజలు యెక్కువగా పట్టించుకోవడములేదు విజయవాడలోని వ్యాధి తీవ్రతతో పోల్చుకొని తమ పట్టణంలోని వ్యాధి గణనీయమైనదికాదని భావిస్తున్నారు అయితే అట్టి ఉపేక్ష ప్రమాదకారణమనీ, ప్రజలు ముందు జాగ్రత్తలతో ఉండాలనీ ప్రముఖ న్యాయవాది శ్రీఎస్ కె విశ్వకృష్ణావతారం ఎం ఎల్ ఏ హెచ్చరిస్తున్నారు

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, జూన్ 18 ఈ పట్టణములోకూడ ఇన్‌ఫ్లూయెంజా ప్రారంభమైనది సుమారు 40మందికి వ్యాధి సోకింది వారికి ప్రయివేటు డాక్టర్లు చికిత్స చేస్తున్నారు

ఫ్లూ రోగులకు ఇండ్లవద్ద చికిత్స

శీత పడిశెజ్వర పీడితులయిన రోగులకు చికిత్సచేయుటలో పెరుగుతున్న డిమాండును తట్టుకొనుటకై ఉయ వ్యాధి గృహ చికిత్సావధకము క్రింద పనిచేసే వైద్య అధికారులచేత ఇన్‌ఫ్లుయెంజా రోగులకు ఇండ్లవద్దనే చికిత్స చేయుటకు అవసరమయిన యేర్పాట్లు చేయబడినవి ఇటువంటి ఆరు గృహ చికిత్సాదళాలు ఈ క్రింది ప్రదేశాలలో పనిచేస్తున్నవి.

1 ఉయవ్యాధి గృహ చికిత్సా కేంద్రం చార్‌మినార్ వద్దగల నిజామియా షాఫిఖానా యునాని 2 నాంపల్లి చాదర్‌ఘాట్ ఆసుపత్రి, 3 సుల్తాన్ బజార్ ఆసుపత్రి, 4 ముషీరాబాదు సివిల్ డిస్పెన్సరీ, 5 దబీర్‌పూర ఉయ ఆసుపత్రి, 6 సికింద్రాబాదు మునిసిపల్ ఆస్పత్రిలో ఉయ చికిత్సా కేంద్రం

శీత జ్వరమునకు సంబంధించిన కేసులన్నీ పై కేంద్రాలలోని ప్రధానకార్యస్థానాలకు తెలియ జేయ వలసిందని కోరడమయినది అలాచేసిన యెడల అక్కడి వైద్యాధికారులు రోగులను వారివారి గృహములవద్దనే పరీక్షించి అవసరమయిన చికిత్స చేయుదురు

## రాజధానిలో శీతజ్వరం మరొకని మృతి

న్యూఢిల్లీ, జూన్ 18

సోమవారం రాత్రి ప్రతాప్ సింగ్ అనే యువకుడు చనిపోవడంతో రాజధానిలో ఇన్‌ఫ్లూయెంజా మరణాల సంఖ్య 5 కు పెరిగింది

సోమవారం సుమారు 2,447 గురు కొత్తవారికి వ్యాధి సోకింది అయితే శుక్రవారంనాటి సంఖ్య (2844) తో పోల్చితే యిది తక్కువే పాతఢిల్లీలో 1209 మందికి కొత్తగా వ్యాధి సోకింది వ్యాధి తీవ్రంగా ఉన్న సుమారు 186 గురిని నగరంలోని వివిధ ఆసుపత్రులలో చేర్చుకోవడం జరిగింది -

సినిమాలు, క్లబ్‌లు, పాఠశాలలు, కళాశాలలూ యింకా మూయబడే ఉన్నవి ఈ వారాంతం వరకూ చూసి గాని ఈ విషయమై ఆరోగ్య శాఖాధికారులు ఒక నిర్ణయానికి రాగలరని తెలుస్తున్నది

## కెనడా నూతన ప్రధాని డిఫెన్ బాకర్

శుక్రవారం నాడు మంత్రి మండలి పేర్ల ప్రకటన

అట్టావా, జూన్ 18

ఈ నెల 10వతేదీన జరిగిన జనరల్ ఎన్నికలలో గెలచిన కెనడియన్ కన్సర్వేటివ్ పార్టీనాయకుడు జాన్‌డిఫెన్ బాకర్ నూతన మంత్రివర్గ నిర్మాణానికి గతరాత్రి అంగీకరించాడు

ప్రస్తుత ప్రధాని లూయీ సెయింట్ లారెంట్ గవర్నర్ జనరల్ విన్‌సెంట్ మాసేకు తన రాజీనామాను అందజేశారు

డిఫెన్ బాకర్ శుక్రవారంవరకు తమ మంత్రివర సభ్యుల పేర్ల ప్రకటి

## అణు ప్రయోగాలే 'ఫ్లూ' వ్యాప్తికి కారణం

లండన్, జూన్ 18

ప్రస్తుతం దూరప్రాచ్య దేశాలలో విలయ తాండవం జరిపిస్తున్న శీత జ్వరం (ఇన్‌ఫ్లూయెంజా) బహుశా బ్రిటిష్, సోవియట్ హైడ్రోజన్ బాంబు ప్రయోగాల ఫలితమే కావచ్చునని బ్రిటిష్ క్రిమి నివుణుడు నార్మన్ పీకీ నేడిక్కడ సూచించారు

అణు ప్రయోగాలు రేడియేషన్‌ను హెచ్చించడంవలన ఈ క్రిములు ఆ వాతావరణంలో త్వరిత గతిని అభివృద్ధి చెందగలవని ఆయనన్నారు

## స్పీకర్ పర్యటన రద్దు

హైదరాబాద్, జూన్ 18

విజయవాడలో పడిశెజ్వరం ఉధృతంగా ఉన్నందున ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు యీ నెల 19 నుండి 25 వరకు జరుగవలసిన తమ విజయవాడ, నందిగామ పర్యటన కార్యక్రమమును రద్దుపరుచుకున్నారు

## తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ వ్యవహారం

### జాప్యం జరుగుతున్నందుకు ప్రజల ఆందోళన

(మా విలేఖరి)

హైదరాబాద్, జూన్ 18

ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నా మంత్రులు, కాంగ్రెస్ నాయకులూ ఆ కోరికను ఆమోదించినా తాడేపల్లి గూడెం (పశ్చిమ గోదావరి జిల్లా)ను మునిసిపాలిటీ చేయక పోవడంపట్ల స్థానిక ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు.

అన్ని రాజకీయ పార్టీలు, పట్టణంలోని అన్ని సంస్థలూ ఏకగ్రీవంగా మునిసిపాలిటీ కావాలని కోరుతున్నవి స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అట్లూరి సత్యనారాయణరాజు ఆ మధ్య తాడేపల్లి గూడెం వెళ్లినప్పుడు స్థానిక ప్రజలు ఈ విషయాన్ని నివేదించుకొనగా మునిసిపాలిటీని చేయ

డానికి సత్వర చర్యలు గైకొనబడుతాయని వారు హామీ ఇచ్చారు అయితే యిది జరిగి నెలలు గడుస్తున్నా ఈ వ్యవహారం ఎంతవరకూ వచ్చిందీ కూడా అక్కడి ప్రజలకు తెలియడం లేదు ఫలితంగా 25 వేలకు పైగా జనాభాగల పశ్చిమ గోదావరి జిల్లాకంతకూ కీలక స్థానంలోనున్న ఈ వ్యాపార కేంద్రం యిప్పటికీ పంచాయితీ బోర్డుగానే ఉంటున్నది

నీటి సరఫరాలేక పట్టణ ప్రజలు చాల యిబ్బందులు పడుతున్నారు వైద్య సౌకర్యాలు కూడా తగు మాత్రంగా లేవు, ఏలూరులోనున్న జిల్లా ఆసుపత్రికంటె యిక్కడి ఆసుపత్రికే ఎక్కువ డిమాండు ఉంటున్నది మునిసిపాలిటీ చేయడం వలన నీటి సరఫరా, వైద్య సౌకర్యాలు పెరగ గలవని ఆశించ బడుతున్నది మునిసిపాలిటీగా రూపొందించడం వలన విధించబోయే అదనపు పన్నుల్ని భరించడానికి ప్రజలు సిద్ధంగానే ఉన్నారు

ప్రభుత్వం ఈ విషయమై సత్వర చర్య గైకొనకుంటే పట్టణంలో ఆందోళన పెరుగుతుందని యిటీవల ఆ ప్రాంతాలలో పర్యటించిన మావిలేఖరి వ్రాస్తున్నాడు

## ఇన్సూరెన్సు ఏజంట్స్ అసోసియేషన్

జీవిత భీమా కార్పొరేషన్ ఏజంటుల తాడేపల్లి గూడెం శాఖాసంఘం యిటీవల ఏర్పడింది ఇట్టి సంఘం ఏర్పడటం బహుశా ఆంధ్రప్రదేశ్‌లో యిదే ప్రథమం, యువకులైన శ్రీజూపూడి పురుషోత్తం, కె వి సాంబశివరావు, పి అబ్రిరాజు ప్రభృతులు చాల ఉత్సాహంతో పనిచేస్తూ ఇన్సూరెన్సు ఏజంట్లలో ఐక్యతను పరిపోషిస్తున్నారు సంఘంలోని చాలమంది సభ్యులు లక్షలలో వ్యాపారాన్ని చేయిస్తున్నారు కూడ

## ప. పాకిస్తాన్‌లో తిరిగి మంత్రివర్గం

### ఖాన్‌సాహెబ్ నాయకత్వంలో ఏర్పడే సూచన: అబ్దుల్‌రషీద్ తరువాత ముఖ్యమంత్రి కాగలడు

కరాచీ, జూన్ 18

పశ్చిమ పాకిస్తాన్‌లో రద్దు చేయబడిన రిపబ్లికన్ మంత్రివర్గానికి తిరిగి అధికారం ఇవ్వాలని ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా, ప్రధాని సుహ్రావర్దీ, ఆర్థిక మంత్రి అంజాద్ అలీ, సర్దార్ అబ్దుల్ రషీద్ మున్నగువారు హాజరయిన ఉన్నతస్థాయి సమావేశం నేడు నిర్ణయించినది గతమార్చిలో సస్పెండు చేయబడిన ఆ మంత్రివర్గానికి డాక్టర్ ఖాన్‌సాహెబ్ నాయకుడు

ఖాన్‌సాహెబ్ ముఖ్య మంత్రిగా ప్రారంభంలో మంత్రివర్గం ఏర్పడినా కొద్దిరోజులకు సర్దార్ అబ్దుల్ రషీద్ కొత్త ముఖ్యమంత్రి కాగలరని తెలుస్తున్నది

## సౌరాష్ట్రంలో వర్షఋతువు ఆరంభం

నల్గురి మరణం

రాజ్‌కోట్, జూన్ 18

సౌరాష్ట్రంలో వర్షాకాల ప్రారంభం నాలుగు మరణాలతో జరిగినది

గోహిల్‌వాడ్ జిల్లా డోలో పట్టణంలోకలుభార్ నదిలో ఒకస్త్రీఒకపిల్ల వాడుమునిగిపోయినారనిపిరుబండిలో ప్రయాణం చేస్తుండగా నదిపొంగివచ్చి ఈ ప్రమాదం సంభవించినదని తెలుపుచున్నది అమ్రెల్లీలో అధికవర్షాలు కురిసి వరదలవల్ల ఇద్దరు మునిగి అసువుల కోల్పోయినారు లోరి, రామ్‌నగర్, ధారీ, లిలియాలందు దాదాపు ఝూము అంగుళాల వర్షం కురిసినది

## వివిధ పన్నులలో సర్దుబాటు

### జరిగేఅవకాశమున్నదని టి. టి. కె.

కలకత్తా, జూన్ 18

కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ భారత వ్యాపార ప్రతినిధివర్గంతో ముచ్చటిస్తూ వివిధ పన్నుల్ని కొంతగా సమన్వయపరిచి, సర్దుబాటు చేసే అవకాశమున్నదని, అయితే పన్నుల విధింపులోని ప్రధానాశయం మార్పుకు గురికాదనీ అన్నారు సంపద అభివృద్ధి, కంపెనీల ఉత్పత్తి పెరిగేటట్లు చేయడమే ఈపన్నుల విధానపు ఆశయమన్నారు

ఖర్చుపై పన్నులో కొన్ని సర్దుబాట్లవసరమని ఆయన సూచించారు ఎక్కువ పెట్టుబడిని పెట్టకుండా వ్యాపారుల్ని నిరోధించే అంశం ఈ పన్నులలో ఏదీ లేదని శ్రీకృష్ణమాచారి అన్నారు సహకార కృషిపై వ్యాపార వర్గం, ప్రభుత్వం పురోగమించాలి

నమీకృత ఆర్థిక వ్యవస్థలో పన్నులు తప్పవని ఆయనన్నారు పారిశ్రామికాభివృద్ధి నిరోధించబడకుండా తగిన చర్యల్ని గైకొనాలని ఆర్థిక మంత్రి అన్నారు.

## ప్రభుత్వానికి 'ఫ్లూ' నిరోధక సంఘం విజ్ఞప్తి

### 'ఉభయనగరాలలో వ్యాధికి ఒక్కరూ మరణించలేదు'

### ఆందోళనచెందక అధికారులతో సహకరించాలని ప్రజలకు శ్రీ గుప్త విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18

ఇన్‌ఫ్లూయెంజా నిరోధానికై ఏర్పాటు చేయబడిన సివిల్, సైనిక, రైల్వే మునిసిపల్ ఆరోగ్య అధికారుల సమన్వయ సంఘ సమావేశం నేడిక్కడ జరిగినప్పుడు గతవారం రోజులుగా హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో వ్యాధి అకస్మాత్తుగా పెరిగిపోతున్న కారణంగా జులై 1వ తేదీవరకూ కళాశాలలు, పాఠశాలల్ని మూసివేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి నిర్ణయించినది.

వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ గుప్త నేటి సాయంత్రం పత్రికా విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ఆ విషయం వెల్లడిచేశారు

వేసవి సెలవుల అనంతరం అసలు జూన్ 11వ తేదీనసే తెరవాల్సి ఉన్న నగరంలోని పాఠశాలల్ని జూన్ 24 వరకూ మూసివేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది నగరంలోని సినిమా హాలులలో ఉదయం, మధ్యాహ్నం ఆటలు రద్దుచేయబడినవి రాత్రి 7 గంటలలోగా ఏ సినిమా ప్రదర్శనమూ ప్రారంభంకాదు

ఒక్కరూ మరణించలేదు

మే 23వ తేదీన తొలి ఇన్‌ఫ్లూయెంజా కేసు గుర్తించబడిందనీ, అప్పటినుండి 885 మందిని ఫీవర్ ఆసుపత్రి (లింగంపల్లి), ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, సుల్తాన్‌బజార్ ఆసుపత్రి, గోల్కొండ క్రోనిక్ డిసీజెస్ ఆసుపత్రులలో చేర్చుకోవడం జరిగిందనీ, అయితే ఒక్కరూ యింతవరకూ నగరంలో మరణించలేదనీ శ్రీ గుప్త అన్నారు సికింద్రాబాద్ అంటురోగాల ఆసుపత్రిలో 160 మందిని చేర్చుకోవడం జరిగింది అందులోకూడ ఎవరికీ ప్రాణాపాయం కలగలేదు జూన్ 16 వరకూ జిల్లాలలో కూడ వ్యాధివలన ఎవరూ మరణించలేదు

అన్ని జిల్లాలలోనూ వ్యాధి

రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి వ్యాధి నివేదికలు వస్తున్నవి కడప జిల్లాలో 985 గురికి పైగా వ్యాధి సోకింది విజయవాడలో 5000మందికి సోకిందనీ, ప్రయివేటు డాక్టర్లు చికిత్స చేస్తున్నారనీ అనధికారవర్గాలద్వారా తెలుస్తున్నది నిన్న అక్కడి ఆసుపత్రుల్లో అనుమానంగల 10 కేసుల్ని చేర్చుకోడం జరిగింది 800 కేసులకు ఔట్ పేషంట్ డిపార్టుమెంటులో చికిత్స చేయడం జరిగింది

నగరంలో ముందు జాగ్రత్తలు

నగరంలోవ్యాధి వ్యాపించకుండా విస్తృతంగా ముందు జాగ్రత్తలు గైకొనబడుతున్నవని శ్రీ గుప్త అన్నారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లోని బెడ్లసంఖ్య 1000కు పెంచబడింది 9 సంచార వైద్యదళాలు సిద్ధముగా ఉంచబడినవి అవి అనుమానించబడిన ఏ ప్రాంతానికైనా వెళ్ళి ఫ్లూరోగుల్ని ఆసుపత్రులకుచేర్చగలవు ఉస్మానియా వైద్యకళాశాలల్లోనికొందరు సీనియర్ విద్యార్థులుకూడ వీటిని నిర్వహిస్తారు.

ఆందోళన అనవసరం

ప్రస్తుత ఇన్‌ఫ్లూయెంజా అంత ప్రమాదకరమైనదికాదనీ, ఎట్టి ఆందోళన పడవలసిన అవసరంలేదనీ శ్రీ గుప్త అన్నారు ఈ అంటువ్యాధి వ్యాపించకుండా వైద్య, ఆరోగ్యశాఖలు, మునిసిపల్ అధికారులు అన్నివిధాల జాగ్రత్తల్ని గైకొంటున్నారు అయితే దీనికి ప్రజల పరిపూర్ణ సహకారం అవసరం.

జిల్లాలలోని పరిస్థితి

జూన్ 15 వరకూ జిల్లాలలో తీవ్రమైన కేసు ఏదీ నివేదించబడలేదని శ్రీ గుప్త అన్నారు ఏ ప్రదేశాన్నిగాని 'ఫ్లూ' ప్రాంతంగా ప్రకటించి ప్రజారోగ్యచట్టం 75 వ సెక్షన్ క్రింద 50 మందికి ఎక్కువప్రజలు చేరకుండా చేసే అధికారం జిల్లా కలక్టర్లు, మెజిస్ట్రేట్లకు యివ్వబడిందని ఆయనన్నారు

విజయవాడలో

విజయవాడలో కృష్ణాపుష్కరాల విషయమై జరిగే ఏర్పాట్లను ప్రస్తావించి చాల తక్కువమందే ఆ ఉత్సవాలకు వెళ్ళేటట్లు తగుచర్యలు గైకొనబడుతున్నవని ఆయనన్నారు. రోజుకు 10,000మందివరకూ యాత్రికులు రావచ్చునని ప్రభుత్వం భావిస్తున్నది జూలై 5 వరకూ విజయవాడ, గుంటూరులలో పాఠశాలలు, కళాశాలలు అన్నీ మూసివేయబడినవి. ఉదయం, మధ్యాహ్నం సినీమా ప్రదర్శనలు రద్దుచేయబడినవి

ఆందోళన చెందక వ్యాధి నిరోధంలో వైద్య, మునిసిపల్ అధికారులతో సహకరించవలసిందని శ్రీ గుప్త ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## కేరళలో వాయిదా తీర్మానం

తిరువేంద్రం, జూన్ 18 రాష్ట్ర మంతటా ఇన్‌ఫ్లూయెంజావ్యాధి వ్యాపించడంవలన యేర్పడిన విషమ పరిస్థితి దృష్ట్యా కేరళ శాసనసభను వాయిదావేయాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి చాకో ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకర్ త్రోసివేశారు అయితే ఆరోగ్యమంత్రి ఒక ప్రకటన చేశారు

ఈ వ్యాధి గ్రామాలలోకూడ ప్రవేశించినదనీ, ప్రభుత్వం ఈ విషయమై నిర్దిష్టమయిన చర్యల్ని గైకొనవలెనని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ చాకో అన్నారు తిరువేంద్రంలో ఈ వ్యాధి తగ్గుముఖం పట్టిందనీ, యితర పట్టణాలలో వ్యాధి పెరుగుతున్నదనీ ఆరోగ్య మంత్రి శ్రీ మీనన్ అన్నారు

(యు పి ఐ)

## కల్ల వ్యాపారికి కఠినశిక్ష

న్యూఢిల్లీ, జూన్ 18

కలకత్తాలో డప్లాసీ స్క్వేర్‌లో భారత ఉద్యోగ ఆదర్శ వ్యాపార (లిమిటెడ్) సంస్థ నెలకొల్పబడిందని ప్రకటించి, ఆ సంస్థలో వాటాలను ప్రజలకు అమ్మి, మోసగించ ప్రయత్నించిన ఆ బూటకపు వ్యాపార సంస్థ "మేనేజింగు ఏజెంటుకు" రెండేళ్ళ కఠినశిక్ష విధింపబడింది

## పోల్‌సింకికి నెహ్రూ ప్రయాణం

కోపెన్‌హేగన్, జూన్ 18

ప్రధానినెహ్రూ నేటి ఉదయము ఇక్కడినుండి ఫిన్లాండ్ రాజధాని హెల్‌సింకికి వెళ్ళారు

## అమ్మకం పన్ను హెచ్చింపు సమస్యపునఃపరిశీలనకుఅవకాశం

### ఐతే అసెంబ్లీలోనేఎట్టిమార్పు ఐనా జరగాలని ముఖ్యమంత్రి

### పటాస్కర్‌తీర్పు ఏమైనా ఉభయపక్షాలూ అంగీకరించాలని శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, జూన్ 18

ఇటీవల అమ్మకంపన్ను హెచ్చింపు దృష్ట్యా బట్టల టోకు వర్తకుల అభిప్రాయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వము సిద్ధంగానే ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి నేడు "గ్రీన్‌లాండ్స్‌లో" విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు అయితే ఆ పన్నును హెచ్చిస్తూ శాసనంచేసిన శాసనసభయే దెట్టి మార్పునైనా తేవలసి ఉంటుందని ఆయనన్నారు

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని టోకు వర్తకులు ఈ అమ్మకమువన్ను హెచ్చింపుకు నిరసనగా గత నాల్గురోజులుగా తమ షాపులు మూసివేస్తున్నారు వరంగల్, కరీంనగరం, నిజామాబాద్‌లలోనివర్తకులు కూడ నేడు నాల్గవరోజున జయప్రదముగహడ్తాళ్ జరిపినట్లు సికింద్రాబాద్ బట్టల వర్తకులసంఘం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది

ముఖ్యమంత్రి మద్రాసు ప్రయాణం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల చివరివారంలో మద్రాసు వెళ్ళి జూలై 1 వ తేదీన జరగాల్సి ఉన్న దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు కాని ఆ తేదీ కేంద్రానికి సరిపోలేదనీ, అందువలన జోనల్ కౌన్సిల్ సమావేశం వాయిదా పడవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు తానుమాత్రం కార్యక్రమం ప్రకారం మద్రాసు వెళ్ళగలనన్నారు,

పటాస్కర్ నివేదిక

ప్రస్తుతపు మధ్యప్రదేశ్ గవర్నర్ అయినశ్రీ హెచ్ వి పటాస్కర్ ఆంధ్ర, మద్రాసు సరిహద్దువివాదం విషయమై సమర్పించనున్న నివేదికను ఉభయ పక్షాలవారూ నైతికంగా ఆమోదించవలసిఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు

శ్రీ పటాస్కర్ త్వరలో తన నివేదికను కేంద్ర హోం మంత్రి పండిత్ గోవిందవల్లభ పంత్‌కు సమర్పిస్తారు పటాస్కర్ సిఫారుసులు ఎలా ఉన్నా తాను ఆమోదిస్తానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

## జూలై ఆఖరి వారంలోనే కొత్త గవర్నర్

### ముఖ్య మంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగవర్నర్‌గా నియమించబడిన ప్రస్తుత ఒరిస్సా గవర్నర్ శ్రీభీంసేన్ సాచార్ జూలై చివరివారంలో గాని పదవీ స్వీకారం గైకొనరని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరులకు తెలిపారు శ్రీ సి ఎం త్రివేదీ జూలై చివరి వారంలోనే గవర్నర్ పదవీ విరమణ కావిస్తారట

## దారిద్ర్య నిర్మూలనకు కృత నిశ్చయం

శ్రీ మురార్జీ దేశాయ్ వివరణ

తెంగుపూరు, జూన్ 18

దారిద్ర్యాన్ని నిర్మూలించి దేశంలోని ప్రతివ్యక్తీ సుఖవంతంగా ఉండేటట్లు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీమురార్జీదేశాయ్ నేడిక్కడ పేర్కొన్నారు,

దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి దేశంలో అధికంగా సంపదను ఉత్పత్తి చేసి, ఎవరికీ జీవిత ముఖ్యావసరాలకు కొరత ఏర్పడకుండా అందరికీ దానిని పంచాలి ఆ విధంగా సృష్టించబడిన ఐశ్వర్యం కొద్దిమంది చేతిలో ఉండకూడదు అది అందరికీ పంపకం కావాలి

ఈ విషయమై త్వరితగతిని పురోగమనం జరగాలనీ లేకుంటే ప్రజలు సంతృప్తిపడి ఉండరనీ అయినన్నారు

సంతోషకరమైన మనస్సు లేనిదే ఏవ్యక్తీ సుఖంచలేడని ఆయనన్నారు.

## నెవడాలో నాల్గవ అణుప్రయోగం

నెవడా, జూన్ 18

ప్రస్తుత అణుప్రయోగాలలోని నాల్గవ పాటవ పరీక్ష నేటి ఉదయం యుక్కాఫ్లాట్స్‌వద్ద జరిగింది

బెలూన్‌నుండి విడువబడిన ఆ అణుబాంబు భూమికి 150 మీటర్ల ఎత్తున ప్రేలింది అది 10 కిలోటన్ శక్తిగలదని పరిశీలకులు అంచనా వేశారు

DIAL 5505 HANAGRAPH FOR GOOD PHOTOGRAPHS

# సాంకేతిక సహాయ ఒప్పందం

## భారత, ఫిన్లండు దేశాలమధ్య

న్యూఢిల్లీ, జూన్ 18

భారత, ఫిన్లండు దేశాల సాంకేతిక సహాయ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందం క్రింద యిరువురు ఫిన్‌లండు నిపుణులు భారతదేశానికి వచ్చి పంజాబ్‌లోనూ, ఆ చుట్టుపట్ల అటవీప్రాంతాలను సర్వే చేసి అక్కడ అటవీ పరిశ్రమలను నెలకొల్పేందుకుగల అవకాశాలను పరిశీలిస్తారు

ఇంతేకాక ఫిన్‌లండులో ఒక ఏడాదిపాటు వన విజ్ఞానంలో శిక్షణ పొందేందుకు గాను ఫిన్‌లండు ప్రభుత్వం నాలుగు ఫెలోషిప్‌ల నిస్తుంది ఈ ఫెలోషిప్ పొందిన వారికి 4 అక్షల మార్కుల స్టామ్పు (ఒక రూపాయికి 48 30 మార్కులు) యివ్వబడుతోంది.

ఈ ఒప్పందంపై భారత ప్రభుత్వము తరఫున కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి శ్రీ హెచ్-ఎం- పటేల్, ఫిన్‌లండు ప్రభుత్వము తరఫున భారత దేశంలోని ఫిన్‌లండు రాయబారి అరోవకా స్లాటీలు సంతకాలు చేశారు.




అయింటుమెంటు - లోషను

తామర, ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులను గత 20 యేండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స.

తయారుచేసినది:

జోన్ కెమికల్ కంపెనీ

బొంబాయి- 4.

హాబ్ డబ్

పిల్లల సర్వరోగ నివారిణి.

సీసా: 0-8-0

బాడు పద్ధతి: బాడు పద్ధతి సీసాలో

కంపబడును.

అన్ని ముందులషాపుల లోను దొరకును-

దేశీదవాఖాన

ఫోన్: 4981.

మోజంజాహి మార్కెట్,

హైదరాబాదు-1

సంతోషప్రదమైన

40 వ వారము

శ్రీ. వి. యస్. వారి

ఎస్ మేరీ

తా॥ మానాకురూరి, శేఖర్, జమున.

ప్రసాద్- హైదరాబాద్.

మరియు 2 వ వారము:

మోహని - తిరందాజ్.

నిజామాబాద్. కరీంనగర్. కర్నాటక్ ఫిల్మ్స్ రిలీజ్.

Trupia

సుదీనదర్‌బార్ అగర్‌బత్తి

నెం 1

రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది


హేవళంబి సం॥ జ్యేష్ఠ బ॥ సప్తమి రా. 2 46 శత ఉ 8.33 ప. వ. 3.43 మొ; 5.31 వరకు కృష్ణానదీ పుష్కరారంభః 1957 జూన్ 19 బుధవారము శాలివాహనశకంతేదిః (29 3-1879

### రెండూ ఒకటేనా?

ఇప్పుడు రచనాత్మక కార్యక్రమంలో కృషిజేసే వారి అభిప్రాయములు స్పష్టంగా లేవు. అందువల్లనే నిర్మాణ కార్యములో అహింసవల్ల కలిగే శక్తి ప్రత్యక్షం కావడం లేదు. పేదలకు సాయపడడమే దాని తాత్పర్యమని కొందరు భావించారు. సర్దార్ నిర్మాణం, గాంధీజీ నిర్మాణం. ఈ రెండు కార్యక్రమాలకుగల భేదం కూడా మనకు తెలియడం లేదు. అందువలన రెండింటిలో సమానాంశములున్నవి గనక రెండిటినీ ఒకేసారి ఒకరే నడిపించుకుంటూ పోవచ్చునని భ్రమ కలిగింది. ఇందులో పెద్ద పొరపాటు వచ్చింది. అహింసాక జనశక్తిని నిర్మించడం మన నిర్మాణ కార్యముయొక్క లక్ష్యం. దీనిని మరువరాదు.

—వినోబా.


గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 జూన్ 19

బుధవారము


## గాంధీజీ రచనలు

జాతిపిత గాంధీమహాత్ముని రచనలను అన్నింటిని సేకరించి ప్రకటించుటకు శ్రీ మొరార్జిదేశాయి అధ్యక్షతన ఒక సంఘము నియమింపబడినది. ఇది చాల సంతోషకరమైన సంగతి గాంధీజీ స్వహస్త లిఖితములైన రచనలన్నియును సర్వదా కాపాడవలసిన అమూల్యములైన పెన్నిధులు. ఆయన చెప్పి వ్రాయించిన రచనలుకూడ అన్నియును సేకరింపబడి ప్రకటింపబడుట అవసరము. గాంధీజి రచనలలో అనేక విధాలైనవికలవు పత్రికలకు ఆయన వ్రాసిన వ్యాసాలు, భిన్న విషయాలనుగూర్చి ఆయన ప్రకటించిన అభిప్రాయాలు మొదలైనవి పేర్కొనదగినవి వీనిలో బాపూజిజాబులకు ప్రత్యేక స్థానముకలదు. దేశములోని మరియు విదేశాలలోని అనేక వ్యక్తులకు అనేక సందర్భాలలో అనేక విషయాలనుగూర్చి ఆయన వ్రాసిన జాబులు కలవు ఈ జాబుల నన్నింటిని ఆయావ్యక్తుల వద్దనుండి సంపాదించి ఒకచోట భద్రముగా కాపాడవలసిన ఆవశ్యకత కలదు బొంబాయిలో యేర్పడిన సంఘమువారు ఈ ఆవశ్యకతను గుర్తించుట ముదావహము.

గాంధిజి రచనలు గుజరాతిలోను, ఇంగ్లీషులోను కలవు. రవీంద్రుడు మొట్టమొదలు తన రచనలను బెంగాలీభాషలో చేసెడివారు తరువాత ఆయన స్వయముగానే లేక యితరుల చేతనో అవకాశమునుబట్టి, ఆ రచనలను ఇంగ్లీషులోనికి పరివర్తనము చేయించెడివారు గాంధీజికూడ యించు మించుగా యిదే పద్ధతిని అవలంబించెడివారని చెప్పుచుందురు. ఆయన తన రచనలను మాతృభాషయైన గుజరాతిలోనే మొట్టమొదలు చేసెడివారని తెలియుచున్నది గుజరాతి భాషలో, గుజరాతి సాహిత్యములో గాంధీజికి గల స్థానము చాలగొప్పది. మాతృభాషయందు ఆయనకు యెంతప్రేమ యుండెడిదో హిందీ మరియు ఇతర భాషలందుకూడ ఆయనకు అంతే ప్రేమ యుండెడిది. ఆయన చెరసాలలయందున్నప్పుడును, దక్షిణాఫ్రికాలోను వివిధ భారతీయ భాషలను అభ్యసించుటకు ప్రయత్నము గావించియుండిరి. గాంధీజి గడచిన శతాబ్దమున భారతదేశములో జన్మించిన రచయితలలో ప్రముఖులని నిస్సందేహముగా చెప్పవచ్చును ఆంగ్ల భాషలో గాంధీజి శైలి అద్వితీయమైనది; విశిష్టమయినది; శక్తివంతమయినది; సరళమయినది. ఇంగ్లీషు వచన రచయితలలో గాంధీజికిగల స్థానము చాలగొప్పది.

మన దేశానికి సంబంధించిన వివిధ సమస్యలనుగూర్చి గాంధీజి తన రచనలలో తమ అమూల్యాభిప్రాయాలను వెల్లడిచేసి యున్నారు. ఈ అభిప్రాయాలను తరతరములవరకు కాపాడవలసిన బాధ్యత భారత ప్రజానీకముమీద కలదు. గాంధీజి అభిప్రాయాలు విశ్వజనీనమయినవి, శాశ్వతమైన ఉపయోగముకలవి. కొద్ది మాటలలో గొప్ప అభిప్రాయమును వెల్లడిచేయు శక్తి యందు గాంధీజిని ప్రత్యేకముగా పేర్కొనవలసి యున్నది. ఎంతటి గొప్ప విషయాలనైనను చాల సరళముగా, సుబోధకముగా చెప్పగల నేర్పు గాంధీజికి వెన్నతో బెట్టిన విద్య. దేశాభ్యుదయానికి అవసరమైన ప్రతి సమస్యనుగూర్చి గాంధీజి తమ అమూల్యాభిప్రాయాలను తమ జాబులయందు, ఇతర రచనలయందు ప్రకటించియున్నారు. బొంబాయిలో యేర్పడిన సంఘ కృషి ఫలితముగా యివన్నియు సేకరింపబడి, ప్రకటింపబడగలవని ఆశించుచున్నాము.

## కాఫీగింజల ఎగుమతి

### 3 వేల టన్నుల ఆదనపు కోటా

న్యూఢిల్లీ, జూన్ 18

1956-57 లో కాఫీపంట ఉత్పత్తి 40 వేల టన్నులు దాటగలదని అంచనావేశారు- దేశంలో వినియోగార్థం 1957 వ సంవత్సరానికి 1958కి కొంత మినహాయించిన తరువాత ఎగుమతికి 1956-57 పంటలో 14050 టన్నులు కేటాయించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది యింతకుముందు నిర్ణయించిన కోటా 11050 టన్నులమీద ఇప్పుడు 3001 టన్నులు పెంచారు.

### భారత ప్రభుత్వ ఆర్థికశాఖ

జాయింటు కార్యదర్శి శ్రీ ఎం-ఆర్- భిడే బి-సి యస్, రిజర్వు బ్యాంకుకుచెందిన శ్రీ ఎన్-డి- నాంగియా గారలు జూన్ 28 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాదుకు వస్తున్నారు.

# నిజామాబాద్ గిరిజన కళాశాల

## మూడు సంవత్సరాల డిగ్రీకోర్సుకు అనుమతి

హైదరాబాదు, జూన్ 18

ఈ విద్యాసంవత్సరంనుండి ఆర్ట్సు మరియు సైన్సులో మూడు సంవత్సరాల డిగ్రీ తరగతుల తెరచుటకు నిజామాబాదు గిరిజన్ కళాశాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తాత్కాలిక అఫిలియేషన్‌ను ఇచ్చుటకు నిర్ణయించినది-

నిన్న రిజిస్ట్రార్ డా॥ ఈశ్వరనాథ్ టోసాఅధ్యక్షతనయూనివర్సిటీ అఫిలియేషన్ కమిషన్ సమావేశం జరిగింది ఈకళాశాల పరిశీలనలు విశ్వవిద్యాలయ అధికారులకు తమ కళాశాల సరియైనఆర్థికస్థితిని కలిగిఉన్నదని ఈ సంవత్సరం కళాశాలలలో చేరుటకు విద్యార్థులు విపరీతంగా వస్తున్నందున ఈ కళాశాలలో మూడు సంవత్సరాల డిగ్రీకోర్సుల ప్రారంభించాల్సిన అవసరంకలదని వివరించి వారికి సంతృప్తిని కలిగించారు.

## సాధారణ సమ్మె

### బలపరచ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 18

ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీలయూనియన్ క్లాసుకి ఇంజనీరింగ్ బ్రాంచి హైదరాబాద్ వారు రెండవ పేకమిషన్ నిర్ణయము మున్నగు ముఖ్యమైన కోర్కెల నస్పష్టీకరణకు సాధారణ సమ్మె జరుపు విషయమున ప్రాంతీయ కార్యకర్తల స్థాయి సంఘమును ప్రోత్సహిస్తూ ఒక విశగ్రీవ తీర్మానము చేసిరి ఢిల్లీలో జరుగుచున్న ఆలిండియా కాన్ఫరెన్సు సమ్మె కొనసాగించునట్లు ఆదేశించినచో సాధారణ సమ్మె జరుపుటకుకూడా ఈ ప్రాంతీయ సంస్థ నిశ్చయించు కొన్నది. (ఎ ఎన్ ఎన్)

## బారత విమానయాన సంస్థ

### 10 విస్కౌంటు విమానాలు కొత్తఢిల్లీ, జూన్ 18

భారత విమానయాన సంస్థకు త్వరలోనే 10 విస్కౌంటు విమానాలు చేరనున్నవి వాటిని ప్రధానమైన ట్రంకు మార్గాలలోనూ, రాత్రి పూట విమాన టపా సర్వీసులోనూ, ఇరుగు పొరుగు దేశాల విమాన సర్వీసులోనూ ఉపయోగిస్తారు.

భారత విమానయాన సంస్థ చేరమిచ్చిన యీవది విమానాలలోనూ అయిదు విమానాలు 1957 జూలై-అక్టోబరు నెలల మధ్య భారతదేశానికి చేరగలవు మిగిలిన అయిదు 1958 వ సంవత్సరం ప్రథమార్థంలో భారత దేశానికి చేరనున్నవి

# పాకిస్తాన్‌లో కొత్త రాజకీయపక్ష స్థాపన

## భాషానీ, జి. ఎమ్. నయ్యద్, ఇఫ్తికారొద్దీన్‌ల పూనిక

కొత్తఢిల్లీ, జూన్ 18

పశ్చిమ పాకిస్థాన్‌కు చెందిన ముస్లిం పాకిస్థాన్ నాయకులు మరియు మౌలానా భాషానీ ముఖ్యులు జరిగిన సంప్రదింపులు సంపూర్ణ ఐక్యతా భావంతో అంతమొందడం వల్ల అఖిల పాకిస్థాన్ స్థాయిలో నూతన రాజకీయపక్ష స్థాపనకు అవకాశాలు హెచ్చయినవి.

పాకిస్థాన్ రాజకీయ పరిస్థితులు ఇట్టి నూతన రాజకీయ పక్ష స్థాపన అవశ్యకతను సూచిస్తున్నాయి నేషనల్ పార్టీ మరియు అవామీలీగ్‌లోని అభ్యుదయ వర్గాల ఐక్యతతో ఇట్టిపక్షం ఏర్పడగలదు. ఇందుఇతర అభ్యుదయ శక్తుల చేరికకు ఆహ్వానం ఇవ్వబడగలదు.

నిన్నరాత్రి ఈ సంప్రదింపుల తరువాత విడుదల చేయబడిన పత్రికా ప్రకటనలో పాకిస్థాన్‌లోని రెండు భాగాల మధ్యనుంచి సంబంధాలను పునర్పరచుటకు క్రొత్తపక్షం అవసరమని ఇందుకుగాను మౌలానా భాషానీ జూలై 25, 26 తేదీలలో అఖిల పాకిస్థాన్ డెమాక్రాటిక్ వర్కర్ల కన్వెన్షన్‌ను జరుపగలరని తెలుపబడినది

భాషానీతో సంప్రదింపుల సాగించిన వారు జి ఎమ్.నయ్యద్ మియ్యా ఇఫ్తికారొద్దీన్, ఎమ్ హెచ్. ఉస్మానీ

# విదేశాలలో విద్యాభ్యాసం

## వెనుకబడ్డ జాతులవారికి స్కాలరు షిప్పులు

న్యూఢిల్లీ, జూన్ 18

యూనియను పబ్లిక్ సర్వీసు కమిషన్ సిఫారసుపై ఈ క్రింది 12 మంది అభ్యర్థులకు భారత ప్రభుత్వం షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు, యితర వెనుకబడ్డ జాతుల స్కాలరు షిప్పుల పథకం క్రింద 1957 58 వ సంవత్సరానికి విదేశాలకు వెళ్ళి విద్యాభ్యాసం చేయడానికి స్కాలరు షిప్పులు యివ్వడానికి నిర్ణయించ బడ్డారని కేంద్ర విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ నడౌక పత్రికా ప్రకటన చేసింది

షెడ్యూల్డు తరగతులు-

శ్రీమతి అభారాణి రామ్ (వైద్య శాస్త్రం) శ్రీ నాథూలాల్ దేశాయ్(టెక్నాలజీ) శ్రీ జోగేంద్ర మోహంతి(ఇంజనీరింగు) శ్రీ దిన్నప్పయన్ మత్తుస్వామి (ఇంజనీరింగు) షెడ్యూల్డు తెగలు - డా॥ రావుంగా రాల్టీ (వైద్యశాస్త్రం) శ్రీ యస్ కెర్కెట్టా ఇంజనీరింగు శ్రీ నారాయణ పూర్తి ఇంజనీరింగు ఇతర వెనుకబడ్డ తరగతులు - డాక్టర్ ప్రజనందన్ సింగ్ భోంస్లా (వైద్యశాస్త్రం) డాక్టర్ రాజేంద్రనాథ్ మల్లిక్ (వైద్యశాస్త్రం) శ్రీరఘువీర్ ప్రసాద్ వ్యవసాయం శ్రీహీరామాన్ లాల్ దౌలత్ - రామ్‌లాల్ (ఇంజనీరింగు) శ్రీ గోవిందరాజుల కృష్ణమూర్తి (ఇంజనీరింగు)

## ఆంధ్రప్రదేశ్‌లో క్రొత్త కంపెనీలు

హైద్రాబాదు, జూన్ 18

1957 మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక లక్ష రూపాయల, అనుమతించినమూల ధనంతో ఒక ప్రైవేట్ కంపెనీ రిజిస్టరు చేయబడింది. అదే నెలలో రెండు పబ్లిక్ కంపెనీలు రద్దుచేయ బడ్డాయి. వీనిలో ఒకదానికి చెల్లించబడిన మూలధనం రూ 1,10,125, రెండవ కంపెనీకి చెల్లించబడిన మూలధనంలేదు

560 సెక్షను క్రింద ఒకపబ్లిక్ కంపెనీని రద్దుచేశారు మరియొక పబ్లిక్ కంపెనీ తన అనుమతించిన మూలధనాన్ని ఆ నెలలో కోటి రూపాయల దాకా పెంచింది

## భారతదేశంలో పర్యటన

### ఆఫ్ఘన్‌స్తాన్ ప్రభుత్వాధినేతలు

కొత్తఢిల్లీ, జూన్ 18

భారత దేశంలో పర్యటించవలసిందని కోరుతూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షాకూ, భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆఫ్ఘన్ ప్రధాని మహమ్మద్ దౌద్ ఖాన్‌కూ పంపిన ఆహ్వానాలను వారు అంగీకరించి, తమ సుముఖతను తెలియజేశారు. భారత దేశంలో వారు ఎప్పుడు పర్యటన జరిపేది తరువాత ప్రకటింప బడుతుంది.

## కలకత్తాలో ఫ్లూ వల్ల నూరు మరణాలు

కలకత్తా, జూన్ 18

కలకత్తాలో ఫ్లూ వ్యాధివల్ల మరణించినవారి సంఖ్య నిన్నటికి నూటికి పెరిగినది

నిన్న సాయంత్రం నగరంలో అరుగురు మరణించారు ఇన్‌ఫ్లుయెంజా వల్ల. గడచిన నాలుగు వారాలనుండి ఈ వ్యాధివల్ల మరణించిన వ్యక్తి మొత్తం సంఖ్య ఒక వంద. ఇక్కడికి హాంకాంగ్‌నుండి ఒక ప్రయాణీకుడు ఈ వ్యాధితో రావడంతో కలకత్తాలో ఇది వ్యాపించినది

## 50 రకాల సున్నపురాయి

### లభించే ప్రాంతాల సర్వే

న్యూఢిల్లీ, జూన్ 18

సున్నపురాయి నిర్మాణ పరిశ్రమలోనూ, గాజు పరిశ్రమలలోనే గాక, ఖనిజ పరిశ్రమలలోనూ, రసాయనిక పరిశ్రమలలో కూడా ఇది ప్రాథమిక ముడిపదార్థంగా ఎంతో ఉపయోగ పడుతుంది. గంధకిక్యామ్లం తర్వాత యీ పరిశ్రమలకు విశేషంగా అవసరం కాగల ముడిపదార్థం ఇదే పరిశ్రమలలో దీని ఉపయోగాలు అనేకం.

- పారిశ్రామిక రంగంలో సున్నపురాయికి ప్రముఖ స్థానం ఉందన్న విషయాన్ని గుర్తించి పూనాలోని జాతీయ రసాయనిక పరిశోధనా సంస్థ దేశంలో సున్నపురాయి విస్తారంగా లభించగల ప్రాంతాలను సర్వే జరిపింది. ఈ సర్వేను నిర్వహించిన విజ్ఞానులు డాక్టరుహెచ్-సి బీజావట్ డాక్టర్ ఎస్ ఎల్ శాస్త్రి ఒక శాస్త్రీయ నివేదికను సమర్పించారు దేశంలో సుమారు 50 రకాల సున్నపురాయి లభించగలదని ఇందులో పేర్కొనబడింది

## చిత్తరంజన్ కేన్సర్ ఆసుపత్రి

### పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ వార్షిక గ్రాంటు

కలకత్తా, జూన్ 18

చిత్తరంజన్ కేన్సరు ఆస్పత్రికి మూడు సంవత్సరాల వరకు గానురు లక్ష వార్షిక గ్రాంటును ఇచ్చుటకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించినది. ఈ ఆస్పత్రిలో 121 పడకలు ఉన్నవి. ఇందు 48 పీడలకయి ప్రత్యేకింప బడినవి. రాష్ట్ర ప్రభుత్వం యీ వరకునుండే తాను నామినేటు చేసిన వారికిగాను ఇచ్చుటకు 30 పడకలను రిజర్వులో ఉంచుటకు రు- 2500 గ్రాంటు ఇస్తున్నది

## జంటనగరాలకు నీటినరఫరా

### అక్టోబరు ఆఖరులో హెచ్చింపు

హైదరాబాదు, జూన్ 18

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు రోజుకు నుప్పది మిలియన్ గ్యాలన్‌ల నీరునరఫరా చేయబడుచున్నది అక్టోబరు ఆఖరువరకు నీటి నరఫరా రోజుకు ఆదనంగా అరు మిలియన్ గ్యాలన్‌లకు పెంచబడగలదు. మీర్ ఆలం చెరువు స్కీము అప్పటికి పూర్తి కాగలదు

## ఒరిస్సాలో ఫ్లూ వ్యాధి

### ఆందోళన కరంగాలేదని ఆరోగ్య మంత్రిణి వివరణ

భువనేశ్వర్, జూన్ 18

ఒరిస్సా ఆరోగ్యమంత్రిణి శ్రీమతి అనంత మంజరీదేవి ఇన్‌ఫ్లుయెంజా సోకి ఒరిస్సా శాసనసభ్యులు శాసన సభ సమావేశాలకు హాజరుకాకుండా ఉండటంతోను అను నలహాఇచ్చినది ఈ వ్యాధి నిరోధానికై ప్రభుత్వం తీసుకొన్న చర్యల వివరిస్తూ అనంత మంజరీదేవి ప్రభుత్వం అవసరమైన సినిమాల మూసివేయుటకు ఉత్తర్వు ఇవ్వగలదనివిద్యాసంస్థలనూడా మూసి కొన్నాళ్ళు మూయించగలదని కాని పరిస్థితులు అంత ఆందోళన కరంగా లేవని తెలిపినది, ఇప్పటివరకు పూరీ, కటక్, బరంపురం, సంబల్ పురములందు 400 మందికి మాత్రమే ఈ వ్యాధి సోకినటుల తెలుస్తున్నది. ఒరిస్సాలో ఫ్లూ వ్యాధినిగూర్చి శాసన సభ చర్చించాలన్న వాయిదా తీర్మానంపై ఆరోగ్య మంత్రిణి ఈ సమాచారాన్ని ఇచ్చినది.

భద్రాచలం స్కూలుమాస్టర్ పత్రికా విలేఖరి అయిన శ్రీటి విజి ఆర్ కృష్ణమూర్తి భద్రాచలం పడవ ప్రమాదసీమలో ఒక నిందితుడుగా అనుమానింపబడి యుండెను కాని అతని విషయములో తగినంత సాక్ష్యము లభ్యము కానందున ఇతర నిందితులతోపాటు అతనిపై చార్జిషీటు దాఖలు చేయబడలేదని తెలియవచ్చినది

## విద్యావంతులకు ఉపాధి కల్పన

### 13,074 మంది ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జూన్ 18

దేశంలోని ఉపాధి కల్పన కార్యాలయాలలో 1957 జనవరి-మార్చి మధ్యకాలంలో రిజిస్టరయిన వారు 97441 వీరిలో 13,074 మందికి కార్యాలయం ఉపాధి కల్పించింది. ఇంతకుముందటి త్రైమాసిక పక్షంలో రిజిస్టరయిన వారు 1,03,769 ఉద్యోగం పొందినవారు 13,889

ఏడాది మొదటి మూడు నెలల్లో రిజిస్టరయిన వారిలో 17,788 మంది మెట్రిక్యులేషన్ ప్యాసయినవారు, 9,653 మంది గ్రాడ్యుయేట్లు, ఈ గ్రాడ్యుయేట్లలో 220 మంది ఇంజనీర్లు 103 మంది వైద్యులు, మిగతావారు ఇంజనీరింగు, వైద్య తరగతులలో కాకుండా, ఇతర శాఖల్లో డిగ్రీలు పొందినవారు.

మెట్రిక్యులేషన్ ప్యాసైనవారు 10,873 మందికి, 2,201 గ్రాడ్యుయేట్లకి, (వీరిలో 47 మంది ఇంజనీర్లు, అరుగురు డాక్టర్లు ఉన్నారు) ఉపాధి కల్పింప బడింది.

ఉత్తర ప్రదేశ్‌లోని ఉపాధి కల్పన కార్యాలయాల్లో రిజిస్టరైన విద్యావంతుల సంఖ్య ఎక్కువ ఉపాధి కల్పించబడ్డవారి సంఖ్యమాత్రం బొంబాయిలోఎక్కువగాఉంది.

1957 మార్చి నెలాఖరికి కార్యాలయ పుస్తకాల ప్రకారం ఉద్యోగార్థం రిజిస్టరయిన విద్యావంతుల సంఖ్య 2,35,946 ఇంతకు ముందటి మూడునెలల కాలంలోనూ ఉన్న సంఖ్య 2,44,393

మార్చి నెలాఖరికి విద్యావతులయిన స్త్రీలు 16,817 మంది రిజిస్టరు చేసుకొన్నారు. వీరిలో 15,172 మెట్రిక్యులేషన్ ప్యాసయిన వారు.

## లక్క, వెదురు వస్తువుల ప్రదర్శన

శ్రీనగర్, జూన్ 18

ఇక్కడ అఖిలభారత చేతివస్తుల బోర్డు లక్కమరియు వెదురువస్తువుల ప్రదర్శనను ప్రారంభించినది. ఇది జూన్ 26వ తేదీవరకు ఉండగలదు. కాట్సర్‌లో ఈ ప్రదర్శన జరుగుతుండటం ఇది తొలి మారు.

హోంమంత్రి కె.వి.రంగారెడ్డిగారు తమ పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకొని రాజధాని నగరానికి వచ్చారు.

# రైలు ప్రమాదంవల్ల ఒకరి మృతి 5 గురికి గాయాలు

## బ్రిటన్‌లో వేడి గాడ్పులవల్ల

లండన్, జూన్ 18

బ్రిటిష్ దీవులలో వీచుచున్న వేడి గాడ్పులవల్ల ఒక రైలు పడిపోయి ఒక ప్రయాణీకుడు మరణించాడు అయిదుగురు గాయపడినారు.

లండన్ గ్లాస్గో లైనుపై రైలు పట్టాలు ఈ వేడి గాడ్పులకు విస్తరించుటతో ఎక్స్‌ప్రెస్ రైలుపట్టాలు తప్పివడినది మరో రైలుతో గుద్దుకున్నది.

## కాంగ్రెస్‌వాదులు హృదయశోధన చేసుకోవాలి

### శ్రీ మురార్జీ దేశాయ్

బెంగుళూరు, జూన్ 18

వాణిజ్య పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ కాంగ్రెస్‌వాదులు తమ సంస్థ వ్యవహారాల పక్షపాతరహితమని సంస్థలోని బలహీనతలు తొలగించాలని కోరారు

స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ కాంగ్రెస్‌వాదులు హృదయశోధన చేసుకోవాలని కోరారు.

## న్యూయార్క్‌కు ఫిరోజ్‌ఖాన్ నూన్ రాక

న్యూయార్క్, జూన్ 18

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఫిరోజ్ ఖాన్ నూన్ న్యూయార్క్‌కు చేరారు. [illegible] రోజులపాటు [illegible] కాలంలో అమెరికా [illegible] టరీ డల్లెస్‌తోను, ఇతర అధికారులతోను సంప్రదించగలరు.

## ముసీ ప్రాజెక్టునుండి నీరు విడుదల

హైద్రాబాద్, జూన్ 18

ముసీ ప్రాజెక్టు కాల్వలో 19 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు జరిగే విద్యుచ్ఛక్తిమంత్రి కె వి నరసింగరావుగారిచే విడుదల చేయబడగలదు.

## హెచ్చరిక

ఇందుమూలమున సమస్తజనులకు తెలియచేయునదేమనగా ఈ క్రింద సూచించిన సర్వే నెంబర్లు నా స్వంతపట్టా భూములు జి॥ నల్లగొండ, తా॥ దేవరకొండ మ॥ చామ్లేడు గ్రామములోని సర్వేనెంబర్లు 571, 570, 572, 590, 553, 554, 555, 556, 569, 607, 20, 21, 108, 3-471, 599, 629, 355, 132, 167, 166, 473, 107, 16, 174, 173, 168 161, 162, 159, 121, 164, 178, 103, 81, 78, 79, 593, 371, 635, మొత్తం ఖుష్కి, తరి, యకరాలు 277-29 గుంటలు గలవి మరియు వట్టికోడు తా॥ దేవరకొండ గ్రామంలోగల ఖుష్కి వతరీ సర్వే నెంబర్లు 300, 292, 299, 118, 144, 186, 187, 234, 190, 161, 162, 155, 310, 187, 164, 215, 124, 152, 236, 237, 160, 33, 211, 294 288, 8, 213, 469, 542 మొత్తం 198 యెకరాల 34 గుంటలుగలవి శ్రీ సుత్రావె మల్లార్‌రావు మరియు సుత్రావె లక్ష్మీనారాయణ గారలు మేమే సదరు నెంబర్లకు హక్కు గలవారమని ఇతరులను మోసగించి అమ్ముటకు ప్రయత్నించుచు రెంట్లచింతల తా॥ పల్నాడు జిల్లా గుంటూరు, నివాసులగు శ్రీ జోర రామకోటిరెడ్డి వల్లు శేషిరెడ్డి మరియు గాదె చిన్న కోటిరెడ్డి వల్లు క్రిష్ణారెడ్డి గారలతో అమ్ముటకు మాట్లాడి బయానా తీసికున్నట్టు తెలియుచున్నది. సదరు నెంబర్లభూములలో వేటిపైనికాని సదరు మల్లార్‌రావు లక్ష్మీనారాయణ గారలకు హక్కుగాని వారి పట్టా పిట్టీగాని లేదు నిగికి ఫలాటిహక్కు లేనట్టు నావద్దతగు ఆధారములు గలవు. కావునఎవరైన సదరునెంబర్లభూములను గిట్టీ లేక రహన్ లేకకొనినయెడల లాభమునకు బదులు నష్టపడగలరని హెచ్చరిస్తున్నాను వారిపై శాసన రీత్యా తగుచర్య తీసికొనబడును నాకగు నష్టమునకు వారే బాధ్యులు కాగలరు. సదరు మల్లార్‌రావు, లక్ష్మీనారాయణ గారల మరి ఇతరుల మోసమునకు గురి కావలదని తెల్పుచున్నాము

ఇట్లు

సుత్రావె వెంటోజి పల్లు పెద్దవెద్దోజి

పట్టేదారు

చామ్లేడు, వట్టికోడు, తా॥ దేవరకొండ,

హోల్‌ముకాం నల్లగొండ జిల్లా.

# "ఇన్‌ఫ్లూయెంజా"

ఈ అంటువ్యాధి నుండి రక్షింపబడుటకు భద్రతా చర్యగా "జిందాతిలస్మాత్" ను తడవ తడవకు వాసన చూడండి "టి" లేక పాన్‌బీడాలో దీని కొన్నిచుక్కలు వాడుడు. గొంతు మరియు వక్షముపై జిందాతిలస్మాత్ మర్దించండి

ఈ ప్రపంచ వ్యాప్త వ్యాధినుండి రక్షింపబడుటకు ఇట్టి సమయమున ఒక జిందా తి ల స్మా త్ ఉల్లప్పుడు మీవద్ద నుంచుకొనుట గొప్ప తనము గదా?

కావున నేడే

ఒక జిందాతిలస్మాత్ సీసాను

ప దుకాణము నుండి యైనను పొం దు న పు డు నక్లీ జా? నికరమైనదా? తెలిసికొని పరీక్షించు కొనండి నక్లీ మందు కొని అనారోగ్యము పాలు గాకండి.



## ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపిత0 1908)

హెడ్ ఆఫీసు: బరోడా.

మా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్స్ ఖాతాలో మీ డబ్బును నిల్వచేయండి

1957 జూన్ 1-వ తేదీనుండి మా కేంద్ర కార్యాలయంలోను ఇతర అన్ని శాఖలలోను వడ్డీ రేటు ఇప్పటి రేటు నుంచి సంవత్సరానికి 2½% కు హెచ్చింపు చేయబడినది

రు. 10,000 లు గాని అంతకు మించి గాని ఫిక్సెడ్ డిపాజిట్‌లకు 4% వడ్డీ ఇవ్వబడును

బి. వివేకానందం — ఎన్. ఎమ్ చోక్సి

(A A.) — జనరల్ మేనేజర్



## వ్యవసాయపు కాలేజి- బాపట్ల

ప్రకటన

వ్యవసాయపు కాలేజి, బాపట్ల, ఆంధ్రయూనివర్సిటీ యొక్క బి యస్ సి అగ్రికల్చరల్ కోర్సు ప్రథమ సంవత్సరముకొరకు 1957-సం॥ వి తేదీన తెరువబడును

దరఖాస్తులు అందచేయుటకుగాను ఆఖరు తేది 1957 సం॥ జూన్ 22 వ తేదీకి పొడుగింపబడినది దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ రు. 0 75 వయాపైసలు ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, వారికి మనియార్డరుద్వారా పంపిన పొందగలరు పోస్టల్ స్టాంపులు అంగీకరింపబడవు

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్

ఆంధ్రప్రదేశ్ - హైదరాబాదు-[ద]



క్రిందటి 56 సం॥ నుంచి ప్రఖ్యాతిచెంది 1918 ఇన్‌ఫ్లుయెంజా ఎపిడెమిక్ రోజులలో వేలమంది ప్రజలచే ఉపయోగించబడినది

వాడండి.

## కార్నిక్ ఎగ్ మిక్స్చర్

ఇన్‌ఫ్లుయెంజా జ్వరము కొరకు మీ కెమిస్టుల నుండి నేడే ఒక సీసా కొనండి

తయారు చేయువారు

కార్నిక్ బ్రదర్స్ బాంబె - 4.



14 వ మహత్తర వారము.

గురుదత్ వారి

## ప్యాస

జమ్ ఖుద్ — అజంతా

హైదరాబాదు, — సికింద్రాబాదు

మరియు లక్ష్మి నాందేడ్.

Trupix. — రూపమ్ పిక్చర్స్ విడుదల



12 వ మహత్తర వారము.

ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడుచున్న ఉత్తమ కథానిక.

అంజలి పిక్చర్స్

## సువర్ణ సుందరి

(తెలుగు)

తా॥ అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి గిరిజ, సూర్యకళ, గుమ్మడి.

కమల్ — రాజేశ్వర్

హైదరాబాదు. — సికింద్రాబాదు

Trupix — శ్రీమియా రిలీజ్


## వేయబడిన అవనపు అమ్మకం పన్ను

ఇతర వ్యాపా సంస్థల సానుభూతికై విజ్ఞప్తి

సికింద్రాబాద్, జూన్ 18

శ్రీ బి-ఆర్- పెంటయ్య సికింద్రాబాదు బట్టలవర్తకుడు ఇలా ప్రకటిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు విపరీత అమ్మకపు పన్ను కారణముగా సికింద్రాబాదు, హైద్రాబాదు నగరములలో జూన్ 15 నుండి బట్టల వర్తకులు హర్తాల్ జరుపుచున్నారు యిట్టి హర్తాల్ వరంగల్, నిజామాబాదు మరియు కరీంనగరాలలో కూడా జరిపినారు

జూన్ 14 వరకు మీ డి యం కు 0-0 6, సూ ప ర్ పైకు 0-0 9, హ్యాండులూమ్ మినహాయింది టాక్సు అమలులోఉన్నది జూన్ 15 నుండి మీడియంకు 0 1-0, పైకు, సూపర్ పైకులకు 0-1-6, హ్యాండు లూమ్ కు 0-0-2 — ఈప్రకారముగా అమలు పరచుచున్నారు. తెలంగాణంప్రజలు మొదలుఉన్న టాక్సునే భరించుటకు బాధపడుచున్న ఈకరువు రోజుల్లో ఒకటికి మూడు నాలుగురెట్లు ప్రభుత్వము విధించి ఈ టాక్సును యెట్లు భరించెదరో తోచుటలేదు కావున ప్రభుత్వంవారు ఇట్టిటాక్సును అమలు పర్చుట విరమింపుకోవటం మంచిదని కోరుచున్నాను.

ప్రస్తుతం జరుపబడే హర్తాల్‌వల్ల వ్యాపారస్తులకుట్టి స్వార్థంలేకున్నను నష్టాలుకిపీర్చుకొని ప్రజల లాభమునకై హర్తాల్ జరిపి ఈవిషయమును ప్రజల దృష్టికి తెచ్చుచు యితర వ్యాపార సంస్థలుకూడా సానుభూతి హర్తాల్ జరిపి ప్రజల కష్టములను ప్రభుత్వం దృష్టికి తెచ్చుటకు కోరుతున్నాను.

## పరిశ్రమలు, పరిశోధనల సమన్వయం

ప్రత్యేకోద్యోగుల నియామకం

న్యూఢిల్లీ, జూన్ 18

పారిశ్రామిక రంగానికి పరిశోధనా రంగానికి, ముఖ్య సన్నిహిత సంబంధాలను నెలకొల్పే నిమిత్తం శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంస్థ ప్రత్యేకసిబ్బందిని నియమించినది. కేంద్రంలో ఒక పథానోద్యోగి కలకత్తా, బొంబాయి, మద్రాసులలో ముగ్గురు ప్రాంతీయోద్యోగులూ నియామితులయ్యారు.

శాస్త్ర పరిశోధనా ఫలితాలను ఎప్పటికప్పుడు పారిశ్రామికవార్తలకు అందజేసేందుకుగాను ఢిల్లీలో ఒక ప్రత్యేక సమాచార విభాగము నెలకొల్పబడింది కూడా

## తెలంగాణాలో గ్రామ దానానికి ప్రచారం

భూదాన కార్యకర్తలకై కార్యక్రమం

హైదరాబాదు జూన్ 18

తెలంగాణపు తొమ్మిది జిల్లాలలో గ్రామదానమునకు ఎక్కువ ప్రోత్సాహము ఇచ్చుటకై భూదాన కార్యకర్తలకు ఒక కార్యక్రమము సిద్ధము చేయబడినది జూలై ఒకటవ తేదీన మేడిపల్ తాలూకాలోని జడ్‌పర్లకు కార్యకర్తల మొదటిబట్టు వెళ్ళగలదు తర్వాత మరికొన్నిదళములు నల్లగొండ మహబూబ్‌నగరం ఆదిలాబాద్‌లకు వెళ్ళుతాయి.

## వ్యాపార ప్రాదేశిక కేంద్రం

చేనేత సహకార సంఘాల చౌకలు ఉత్పత్తి ఇన్‌ఛార్జీల సమావేశం

వరంగల్, జూన్ 18

9-6 1957 తేది నుండి 11 6 57 తేదీ వరకు వరంగల్ మార్కెటింగ్ జోనల్ సెంటర్ కార్యాలయములో 23 ప్రాథమిక చేనే॥ సంఘాల అకౌంట్సు మరియు ప్రొడక్షన్ ఇంఛార్జీల సమావేశం శ్రీ పి సోమలింగం ఇంటర్నల్ ఆడిటర్ మరియు శ్రీ పి వీరస్వామి అకౌంటెంటు గార్ల ఆధ్వర్యములోజరిగి ప్రాక్టికల్‌గా అన్నిశాఖలలో జరుగు కార్యక్రమ లెక్కల విధానములు అయా సెక్షన్ల ఇంఛార్జీలకు ప్రబోధించబడినది. 11 6-1957 తేది రోజు శ్రీలక్ష్మీకాంతరావు కో ఆపరేటివ్ సహకారశాఖ జిల్లా ఆడిటర్ గారిచేముఖ్యముగా అకౌంటెంటు నడుచుకొనుటకై నవివరంగా జూన్ లెక్కలు పరిశీలించి ఈ పద్ధతి ప్రకారం అన్ని ప్రాథమిక చేనే॥ సంఘాలు 1-7 57 నుండి అమలు పర్చుటకు కోరబడినది సమావేశంలో పాల్గొనిన మొత్తం అకౌంటెంట్లు మరియు ఇంఛార్జీలు ఏకీకరించి ఈ ప్రకారం ప్రాథమిక చేనే॥ సంఘాల కార్యదర్శులు అమలు పర్చునటుల తీర్మానించబడినది.

తదనంతరం శ్రీకనుమానర్సయ్య స్పెషల్ ఆఫీసర్ మరియు శ్రీ జి దశరథం జోనల్ ఆర్గనైజర్‌గారల ధన్యవాదములతో సాయంత్రం గం. 3 లకు సమావేశం ముగింపబడినది

## హిందీ సత్యాగ్రహము

అంతర్జాతీయ ఆర్యసమాజ లీగ్ చేపట్ట నిర్ణయం

హైదరాబాద్, జూన్ 18

అంతర్జాతీయ ఆర్యసమాజ లీగ్ పంజాబ్‌లో హిందీ సత్యాగ్రహమును చేపట్ట నిశ్చయించుకొన్నది. మధ్యప్రదేశ్ మాజీ స్పీకరు శ్రీ ఘనశ్యామ్ సింగ్ అగ్రాసనాధిపతిగా 17 గురు సభ్యులుగల ఒక సంఘము ఏర్పరచబడినది. ఈ సందర్భమున దేశములోని అన్ని ఆర్యప్రతినిధి సభలునూ విరాళములు పోగు చేయుటకును సత్యాగ్రహమునకు వాలంటీర్లను చేర్పించుటకును కోరబడినవి

మధ్యదక్షిణ ఆర్యప్రతినిధి సభ కార్యదర్శి సత్యాగ్రహములో చేరగోరు వారందరిని స్వయముగా సుల్తాన్‌బజారులోని ఆర్య ప్రతినిధి సభలో గం. 10 4 ల మధ్య తమ పేర్లు రిజిస్టరు చేయించుకోవలసినదిగా కోరుచున్నారు

## 76 బేస్ ట్రక్కులకై ఆర్డర్

బ్రిటన్‌తో చైనా వ్యాపారం

లండన్, జూన్ 18

బ్రిటిష్ ఆస్టిన్ మోటార్ కంపెనికి 76 భారీకర్రల బేస్ ట్రక్కులకై చైనా ఆర్డరుయిచ్చింది వీని విలువ లక్ష పౌనుల స్టర్లింగులు బ్రిటన్ చైనాలోగల పూర్వ వాణిజ్య నిర్బంధాలను సడలించిన తరువాత పెద్ద ఆర్డరు యిదే

## శ్రీరామ ఆయుర్వేద ఔషధాలయం

హైదరాబాదు, జూన్ 18

గాలిగూడా రామ్ మందిర్ వద్ద హైదరాబాదు మేయర్ బి కిషన్‌లాల్ నిన్న ఉదయం శ్రీరామ ఆయుర్వేద ఔషధాలయానికి ప్రారంభోత్సవం చేశారు దీనికి శ్రీ వాసుదేవ నాయక్ ఎం ఎల్ ఎ, ఎన్ భోజ్‌రాజ్ మునిసిపల్ మేజస్ట్రేటు హాజరయినారు గాలిగూడా బస్తీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు వి ఆర్ అంజయ్యగూడా పాల్గొనిరి

## పండిత్ నరేంద్రజీ పంజాబ్ ప్రయాణం

హైదరాబాద్, జూన్ 18

పంజాబ్ హిందీ రక్షా సమితి పిలుపువల్ల ఆర్య ప్రతినిధి సభ మధ్య దక్షిణ హైదరాబాదు అధ్యక్షులు పండిత్ నరేంద్రజీ త్వరలో పంజాబ్ పర్యటనకు వెళ్ళుచున్నారు

## శీతజ్వరం నివారణ

సులు సూత్రమైన మందులు

విజయవాడ, జూన్ 18

విశాలాంధ్ర హోమియో వైద్య సంఘ కార్యదర్శి సుత్తేవి శ్రీరంగాచార్యులు ఇలా తెలుపుచున్నారు:- శీతజ్వరం వున్న ప్రాంతాలలో నిరోధముకుగాను హోమియోపాథీ మందులలో ఎకొనైట్ అనే మందు 30 పవరులో రోజుకు 3 మోతాదులు చొప్పున 5 రోజులు తీసుకుంటేచాలు ఇక జ్వరం 104, 105 డిగ్రీలువచ్చి వళ్ళునొప్పులు పడిశములోనూ బాధపడుతూన్నప్పుడు ఎకొనైట్ అనే మందు 6 పవరులో ఉదయము లగాయతు సాయంకాలంలోగా 4 మోతాదులు యివ్వాలి ఆ పిమ్మట ఏమాత్రము మార్పులేకపోతే రాత్రిపూట నల్ఫర్ అనేమందు 3 పొటెన్సీలో ఒక మోతాదుయిస్తే మరునటి ఉదయానికి అన్నిలక్షణాలుతగ్గిపోతాయి మొదటిరోజున ఎకొనైట్ 6 పవరులోయిస్తే ఏమాత్రం నుగుం కనిపించినా రాత్రికి నల్ఫర్ ఇవ్వకుండా ఎకొనైట్ 6 అనే మందునే ఎక్కువ వ్యవధిలో ఇస్తూ రావాలి. వ్యాధి నగం తగ్గితే రోజుకు 1, 2 మోతాదులు చాలు- వ్యాధి ఇంకొక పాలిక వుండగానే చికిత్స ఆపివేస్తూ ఇచ్చిన మందే మిగిలిన వ్యాధిని మళ్ళిస్తుంది జ్వరం ఒకమాదిరిగా వుంటే ఎకొనైట్ బదులు బిర్యోనియా ప్రాంతంలోవాడాలి రోగికి తేలికఆహారం ఇస్తూ పరుతీసి వైద్యం చేయాలి. ఇక వ్యాధి ఉధృతంగా వుండి ఊపిరితిత్తులకు బ్యాపిస్తే బడిన్ 1 లేక 2 లేక 3 గాని పొటెన్సీలలో గంటకు ఒకమాదుయివ్వవలెను

## బౌద్ధులు బౌద్ధ వ్యతిరేకుల ఘర్షణలు

నిమ్నజాతి సమాఖ్య ప్రకటన

వికింద్రాబాదు, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ నిమ్నజాతి సమాఖ్య ఒక పత్రికా ప్రకటనలో నాగపూరులో బౌద్ధ మతావలంబకులు-బౌద్ధమత వ్యతిరేకులమధ్య జరిగిన "తీవ్రఘర్షణకు" తమవిచారాన్ని వెలిబుచ్చారు. ఈ ఘర్షణలో ఒకరిమృతి, అనేకులకు గాయాలు పెక్కురు ఆరెస్టు పొందటం సంభవించింది

నిమ్నజాతి సమాఖ్య అఖిల భారత పార్టీతో సంబంధం కలిగియున్నది మరియు ఘర్షణ యొక్క వివరమును, దానిపై తీసుకొనవలసిన సరియైన చర్యను తెలిసికొనజూచుచున్నదని కూడా ఆ ప్రకటనలో ఉన్నది

ఆ ప్రకటనలో నిమ్నజాతుల వారిని శాంతము వహించవలసినదనీ, అఖిలభారత స్థాయిని ఆదేశములకు నిరీక్షించవలసినదనీ కోరుచున్నది (ఎ ఎన్ ఎన్)

## నిజాం కళాశాలలోని స్విమ్మింగ్‌పూల్

హైదరాబాద్, జూన్ 18

అత్యాధునికమైన స్విమ్మింగ్ పూల్ నిజాం కళాశాలలో విద్యార్థులకై నిర్మింపబడినది దీనికై భారత ప్రభుత్వంరు 30 వేలమంజూరుచేయగా మొత్తం ఖర్చు రు 55 వేలుఅయినది

ఇది 130 అడుగుల పొడవు 35 అడుగుల వెడల్పుకలదు లోతు నాల్గు నుండి 11 అడుగుల వరకు ఉన్నది ఈ పూల్ గోడలచుట్టూ అధికముగా వచ్చునీరు వెలికిపోవుటకు కాలువ ఏర్పరచబడినది ఇంకా ఈ నీటిలో నగభాగం దాని పరిసరములందు కళాశాలలోని భూమికి ఉపయోగపడునటుల ఏర్పాట్లు చేయబడినవి

## పోలీస్ నలి స్పెక్టర్లు

హైదరాబాద్, జూన్ 17

తొమ్మిది నెలల ట్రైనింగ్ పూర్తి చేసికొన్న 118 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ కేడెట్లలో 75 మంది పోలీసు దళములోనికాక ఇతర కార్యక్రమాలు చేసుకోబడ్డవారు మిగతా వారు పోలీసు వ్యక్తులనుండి జమాదారులు మరియు హెడ్ కానిస్టేబిల్సు నుండి తీసికోబడ్డారు.

## భారతీయ విద్యాభవన్

బొంబేవారి పర్యవేక్షణ క్రింద సంస్కృత భాషా పరీక్షలు గాంధీ మెమోరియల్ రాత్రి పాఠశాలలలో సెప్టెంబరులో జరుగుతవి. దరఖాస్తులకు ఆఖరు తేది ఆగస్టు 1వ తేది

## రేడియో

### హైద్రాబాద్

జూన్ 20, గురువారం

411 0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్(రి), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 వేణువు, 7-45క-వా, 8 00 ఆం వా 8.15 హిం-వా, 8-30 పాండురంగ పరాటే: సితార్, 8-45 డి ల్చి నే డయాస్ ఫుజల్,గీత్, 9 00 ప్రసార సమాప్తి

మ॥ 12 30 రాగదరి (రి) 12 50 మ-వా, 1.00 మహిళాకుండలి (మద్రాసు నుండి రిలే), 1-30 గాత్రసంగీతము, 1 45 విరాళ సంగీతం (రి), 1-50 తె-వా, 2 00 ప్రసారసమాప్తి

సా॥ 5 30 శ- రాజ్యలక్ష్మి-జయదేవ అష్టపదులు, 5 45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 స్థానిక వార్తలు, 6 05 ప్రాంతీయవార్తలు, 6-15 మహమూద్ బేగ్, 6-30 గ్రామసీమ (స్త్రీ లకు) ఎల్లమ్మ అనుభవాలు, పట్నంలో ప్రసంగం, పురాణకాలక్షేపం, గీతావళి (రి), 7 00 తె-వా, 7-15 గ్రామసీమ (పిల్లలకు) చిలుక, గోరింక కథ భజనసుందరం పాటలు (రి), ఏ మి టి విశేషాలు? 7-30 జర్చనీయాంశము. జాతీయత అంతర్జాతీయత చర్చ, 7-45 త్రోతల ఉత్తరాలకు జవాబులు (రి), 7-50 మహమూద్ బేగ్. తుమ్రీ, 8-00 శ్రీ. రాజ్యలక్ష్మి గీతావళి, 8-15 రాగం, తానం, పల్లవి టి ఎస్ మరియానందం (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9 30 అన్నమాచార్య కీర్తనలు (వ్యాఖ్యానసహితము) వింజమూరి వరద రాజ అయ్యంగార్, 10-00 పాండురంగ పరాటే. సితార్, 10 30 ప్రసార సమాప్తి.

### విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై

ఉ॥ 6-30 సుప్రభాతం, 6 35 ప్రసార విశేషాలు, 6 40 భక్తిరంజని (ఎ రి), 7 00 తె-వా, 7-15 వేణువు (హైదరాబాద్ నుండి రిలే), 7 45 సంగీత శిక్షణ, 8 00 ఆం-వా, 8 15 హిం-వా, 8 30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి (మద్రాసు నుండి రిలే), 1 30 గానసభ (రి) 1-40 హిం-వా, 1 50 తె-వా, 2-00 వయొలిన్, వీణ నిలయ విద్వాంసులు, 2 30 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 టి- ఎస్-ప్రసూనాంబ 6 00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? సావిరహే అష్టపది, వ్యవసాయగోష్ఠి పి, సోమసుందరం కీర్తన, అబర్ పట్టా, దాని ప్రయోజనాలు సంభాషణ, 7-00 తె-వా, 7 15 గ్రామస్థుల కార్యక్రమము గీతావళి బి బి కనకదుర్గ, 7-30 జర్చనీయాంశము జాతీయత, అంతరాతీయత చర్చ (హైద్రాబాద్‌నుండి రిలే), 7-45 ఎ బి ఆర్ వాద్యబృందము, 8-00 గీత మంజరి (రి), 8-15 రాగం, తానం, పల్లవి టి- ఎస్- మరియానందం (మద్రాసు నుండి రిలే), 9 00 ఆం-వా, 9 15 గీతావళి బి- బి- కనకదుర్గ, 9 30 లాల్‌గుడి జి జయరామన్ వయొలిన్ (ఎ రి), 10 00 వాద్య సంగీతం (రి), 10 30 ప్రసార సమాప్తి.

## రాజస్థాన్ రాష్ట్రిలో రాగి గనులు

న్యూఢిల్లీ, జూన్ 18

రాజస్థాన్ రాష్ట్రంలో, అల్వార్ జిల్లాలోని ఖో- దరిబా ప్రాంతంలోని రాగిగనుల్లో ఎంత శాతం రాగి లభిస్తుందో పరిశీలించడానికి భారత భూగర్భ పరిశోధనాశాఖ సిఫార్సు చేసింది

## వాణిజ్య వార్తలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంట్

టెలిఫోన్ నం. 4941

(కల్దారు రేట్లు)

హైద్రాబాద్, 18 6-56

120 శేర్లు పల్లా ఒక్కంటికి

| | |
|---|---|
| దొడ్డుబియ్యం | 51-0 0 55 0-0 |
| సాంబర్లు కొ॥ | 57 0 0 59 8 0 |
| సాంబర్లు కొ॥ | 66 8 0 69 0-0 |
| నూకలు | 33 0-0 44 8 0 |
| వరంగల్ సాంబ॥కొ॥ | 69 0 0 71-0 0 |
| కందులు పెద్దవి | 46 4 0 |
| కందులు చిన్నవి | 42 0 0 43 8 0 |
| మినుములు | |
| పెసగలు | 42-0-0 42-8 0 |
| శెల్లం | 36 0-0 43-0 0 |
| తెల్లజొన్నలు | 44-0 0 52 0 0 |
| పచ్చజొన్నలు | 41 0 0 42-8 0 |
| మిరపకాయలు | 120 0 0 130 0 0 |
| పసుపు | 43-0 0 48-0-0 |
| పెసర్లు | 48-0-0 |
| ఉల్లిగడ్డ కొత్తది | 17-0-0 21-8 0 |
| చింతపండుకొత్త | 32-0 0 43-0 0 |
| తెల్లనువ్వులు | 100 0-0 120-0 0 |
| బోధన శక్కర (సం॥ 18) | 106 0-0 |
| పెద్దకండిపప్పు | 62 0 0 |
| చిన్నకండిపప్పు | 57-0-0 60 0-0 |
| శనగపప్పు | 5 8-0 |
| పెసరపప్పు | 64 0 0 67 0-0 |
| మినుపప్పు | 90-0 0 93 0 0 |
| లంకపిండి | 50 0-0 52 0 0 |
| పులుపలు | 26 0 0 |

12 శేర్ల మణుము

| | |
|---|---|
| అల్లం | 1 4 0 1-12-0 |
| యెల్లిగడ్డ | 4 0 0 6-0 0 |
| పల్కూనూనె | 17 0 0 |
| ఆలుగడ్డ | 4 0-0 4-2-0 |

40 శేర్ల మణుము

| | |
|---|---|
| నెయ్యి | 120-0 0- 135 0 0 |

## బండి బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం,

సిద్దంబర్ బజార్.

టెలిఫోన్ నం. 4890

హైద్రాబాదు, జూన్ 18

| | |
|---|---|
| బంగారం | 104 12 0 |
| అశోకచీపులు | 105-4-0 |
| పవరను | 71-0.0 |
| బండి 100 తు. కి. | 182 0 0 |
| చిల్లర | 1-13-9 |


ప్రజలకోరికపై 21-6-57 నుండి తిరిగి తెరపైకి తేబడుచున్నది.

అన్నపూర్ణ వారి

## దొంగ రాముడు

[తెలుగు]

తా॥ నాగేశ్వరావు, సావిత్రి, రేలంగి, జమున, ఆర్. నాగేశ్వరరావు.

సాగర్ టాకీస్

హైదరాబాదు.

(Truplx)



నేడే చూడండి

శ్రీ ధనశాయ్ ఫిల్మ్స్ వారి

## పెళ్ళి బాజా

(తెలుగు)

రోజు 2 ఆటలు 7-0 మరియు 10-0 గం॥

రాయల్ — చిత్ర — రహత్

హైదరాబాదు — సికింద్రాబాదు — హైదరాబాదు

చౌదరి వరంగల్

Cima — నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్



## రు. 2000/- బహుమతి



అక్షర రూపాయలు ఖర్చుపెట్టి శ్రీఘ్రాభివృద్ధి మానసుల పొందలేనివారు మా తరిక్ మిరింగ్ ఉపయోగించిన తప్పక పొందగలరు. మీరు కోరుకుంటున్నట్టి భవదీయవారి మీ కెట్టి చేతలలో ఉండును మరియు వ్యాపారము, వివాహము, సంతానము ఇతర అభివృద్ధి కార్యక్రమములు వెంటనే ఫలించును.

తనుము రు. 1/15/- అటంబాంబువలె పని చేయవలెనన్న ప్రత్యేక తనుము రు. 3/15/-.

మీ చిరునామా ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

MAHAMUNI JOTISH ASHRAM

(G P H) Faridabad (P.B)



జూన్ 21 శుక్రవారము నుండి విడుదల.

షేరూ పాత్ర నటించిన అశోక్‌కుమార్




## షేరూ

తా॥ నళినీజయవంత్, జాగీర్దార్, ఓంప్రకాశ్.

డైరెక్షన్. శక్తిసామంత్.

సంగీతం మదన్ మోహన్.

(Truplx)

లిబర్టి — రాయల్

హైదరాబాదు. — హైదరాబాదు.

శ్రీరామా పిక్చర్స్ విడుదల.

# ఈశాన్యభారతంలోని పరిస్థితులు

## ప్రభుత్వం సవ్యంగా వ్యవహరించనిచో ఉపద్రవకరంగా పరిణమించగలవని హెచ్చరిక

హైద్రాబాద్, జూన్ 18

ఈశాన్య భారతంలో పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమించే స్థితిలో ఉన్నాయని ప్రభుత్వం నాగజాతివారి సమస్యను పాతకాలపు విధానాల ద్వారాకాక శాంతియుతంగా సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు పూనుకోవాలని సోషలిస్టు నాయకుడు మధులిమాయె ఇక్కడపేర్కొన్నారు

ఈ మధ్యనే శ్రీ లిమాయె ఈశాన్య భారతాన్ని పర్యటించి వచ్చారు నాగ ప్రాంతపు క్లిష్టమైన సమస్యల పరిష్కారం ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారాను అధికారాన్ని వికేంద్రీకరించడంవల్లనే పరిష్కారం కాగలవని వీరభిప్రాయపడినారు మణిపూర్ తదితర కేంద్రపరిపాలిత ప్రాంతాలలో కమిషనర్ల పరిపాలనను అంతమొందించి శాసనసభల ఏర్పరచి ప్రజలకు పరిపాలనా బాధ్యతల అప్పగించాలి ఈశాన్య సరిహద్దు ప్రాంత పరిస్థితులు మిగతా భారతంలోని ఇతరులకు తెలియకుండ ప్రభుత్వంచేసిన కట్టుదిట్టాల సడలించాలి కొండజిల్లాలపై డిప్యూటీ కమిషనర్లకుగల విస్తృతాధికారాల సడలించి అక్కడి సమితులకు సంపూర్ణ అధికారాల ఇవ్వాలి నాగులతో జరిపే సంప్రదింపులలో ప్రభుత్వం సమన్వయ పూర్వకంగా వ్యవహరించాలి అని ప్రభుత్వాన్ని వీరు కోరుతున్నారు

పై సలహా ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకొనని పక్షంలో ఏనాడైనా అక్కడ మరింత తీవ్రతర పరిస్థితులు ఏర్పడవచ్చునని దాని బాధ్యత ప్రధానమంత్రి హోంమంత్రిపై ఉండగలదని శ్రీ లి మా యె తెలుపుచున్నారు

## మూసీ ప్రాజెక్టు నుండి నీరు

హైద్రాబాద్, జూన్ 18

ఓగోడునుండి శ్రీ రామచంద్రారావుగారిలా తెలుపుచున్నారు -

నేటికి నలభై సంవత్సరములక్రింద నైజామ్ కాలములో వేయబడిన ఇరిగేషన్ అభివృద్ధి పథకాలలో నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టు ఒకటి పోలీసు యాక్షన్ అయిన వెనువెంటనే కాంగ్రెసు నాయకుల పట్టుదలతో ఈ పథకము లేవనెత్తబడి నైజాం ప్రభుత్వము డబ్బుకొరతవల్ల ఇరదియా ప్రభుత్వ సహాయనిధి 8 కోట్ల నుండి 1 కోటి పదునెనిమిది లక్షల రూపాయలు మూసీ ప్రాజెక్టు కట్టడమునకు ఇవ్వబడినది ఇట్టి ప్రాజెక్టును రెండు సంవత్సరములలో పూర్తిగావించి నీరిచ్చుటకు హామీ ఇవ్వబడినది. కాని ఈ పూర్తిపని అనగా ఆనకట్ట నిర్మాణము సుమారు డెబ్బది అయిదు లక్షలకు అంచనా వేయబడి ఒక్కడేకంట్రాక్టరు మందకొడిగా పని నడిపించుటవలన రెండు సంవత్సరములు దాటిపోయినవి తిరిగి మరియొక సంవత్సరము పొడిగించబడినది కుడి ఎడమ కాలువలు వేరువేరు కంట్రాక్టర్లకు ఇచ్చుట వలన వారికొనగబడిన వ్యవధిలో నేదాదాపు పనిపూర్తి గావింపబడినది. ఆనకట్ట పని ఎంతకంతగానే నడవపాగినది. దాదాపు ఒక మాసము క్రింద ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి. నర్సింగరావుగారు సూర్యాపేటవెళ్ళిన సమయములో అచ్చటి రైతులు ఇంకా ఈ సంవత్సరము నీరివ్వలేనందుకు పరితాపము . వెలిబుచ్చిరి అందుకుగాను శ్రీ మంత్రివర్యులు ఉత్తర్వు ఇవ్వగా ఎడమ కాలువ బదులు కుడి కాలువకు అనగా నల్లగొండ తాలూకా రైతులకు నీరిచ్చుటకు ప్రయత్నము జరుగుచున్నది. [illegible] కొత్త భూములను అచ్చుకట్టుటకునిర్బంధ పెట్టుచున్నారు ఈ మాట నిలువవెట్టు కొను టకై కొప్పారము కాసనగూడు గ్రామాదులకు పారుచున్న అగు నీటికాలువతూము లోనికి వేయబడుచున్నది. పాతకాలువనే నరికిడ్డుటకు దాదాపు 60 వేల రూపాయలు [illegible] ఖర్చుచేయబడుచున్నది ఈ [illegible] ఎప్పుడు వచ్చునది తెలియదు ఇప్పుడు వెచ్చించి చేయుపని ప్రాజెక్టుగా అగుచో మునిగిపోవునదే ఇంతకు వంపింగుజేసి నీరువదలినను ఈ సంవత్సరము కొత్తది వెయ్యి ఎకరాలవరకు కూడా అచ్చుకట్టు జరుగునని నమ్మకములేదు. ఇదిగాకను పైపెచ్చు అచ్చుకట్టులో సహకరించుటకు వ్యవసాయశాఖవారు, రెవెన్యూశాఖవారు, కోఆపరేటివ్ శాఖవారు నివేదికలు పొందువరచినారు

## దొంగ నల్లమందు వ్యాపారి రాంరెడ్డిఅరెస్టు

రు 15 వందల విలువగల నల్లమందు పట్టుబడి

హైద్రాబాద్, జూన్ 18

రు 15 వందల ఖరీదుచేసే నల్లమందును అక్రమంగా కలిగి ఉన్నందున జాంబాగ్ నివాసి రాంరెడ్డిని హైద్రాబాద్ నగర పోలీసు అరెస్టు చేశారు

ఈ నల్లమందు కృత్రిమంగా తయారు చేయబడినదని ఈ దొంగ నల్లమందు వ్యాపారాన్ని ఇతను చాలాకాలంనుండి చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందినది దీనిపై తమకు కొంత నల్లమందు అవసరమున్నదని తెలుపగా ఈతను జాంబాగ్‌లోని ఒక పండ్ల దుకాణంనుండి నల్లమందును తేప్రయత్నించగా పోలీసులు వెంబడించి ఈతని అరెస్టుచేసి ఆ దుకాణంలో పై మొత్తం నల్లమందును పట్టుకున్నారు

# వంశధారా ప్రాజెక్టు నిర్మాణం

## ఆంధ్రచేమరోస్థల పరిశీలనకు ఒరిస్సా అంగీకారం

హైద్రాబాద్, జూన్ 18

కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ సలహాపై గొట్టఅను స్థలమువద్ద వంశధారా ప్రాజెక్టునిర్మాణ ప్రతిపాదనను ప్రభుత్వరావాయిదా వేసినది ఈప్రాజెక్టు నిర్మాణమునకై ఒరిస్సా రాష్ట్రములోని గునాపూర్ వద్ద మరో స్థలం సర్వేచేయబడగలదట

గొట్టఅయితేనేం గునాపూరుఅయితేనేం ఒరిస్సా రాష్ట్రానికి చెందినవేనుఅయినా ఈప్రాజెక్టువల్ల ఆంధ్రప్రదేశుకు తగు ప్రయోజనాలున్నాయి

రాష్ట్రజల విద్యుత్తుమంత్రి జె వి నరసింగ్రరావు నిన్న పత్రికలవారితో మాట్లాడుతూగుడారివద్దఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వే జరుపుటకు ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించినదని, అయితే ఇందుకయ్యే ఖర్చు అంతా ఈ ప్రభుత్వమే భరించాలని పర్తుపెట్టినదని తెలిపారు.

మూడు లక్షల ఎకరాల సేద్యములోనికి తెచ్చే వంశాధారా ప్రాజెక్టు రెండవ ప్రణాళికలో చేర్చబడినది —

## సమాజ వికాస కార్యక్రమం

నిర్వహణాధికారాలు

హైద్రాబాద్, జూన్ 18

సమాజ వికాస కేంద్రాలు,సమాజ అభివృద్ధి కేంద్రాలు, జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు గల ప్రాంతాలలో సమాజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధికారులకు సదరు కార్యక్రమాలు త్వరితగతిలో జరుగగలందులకై పూర్వ ఆంధ్ర హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని అధికారాలను ఇచ్చినవి కాని ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో యీకార్యక్రమాలలో పనిచేస్తున్న వివిధ అధికార్లకుగల అధికారాలలో ప్రస్తుతం సామ్యములేదు ఉదాహరణకు ఆంధ్ర ప్రాంతంలోని బ్లాక్ డెవలప్ మెంటు అధికారులకు కొంతవరకు ఆర్థిక, కార్య నిర్వహణ అధికారాలు ఉన్నవి ఇటువంటి అధికారాలు తెలంగాణా ప్రాంతంలోని బ్లాక్ డెవలప్ మెంటు అధికార్లకులేవు ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలోని బ్లాక్ డెవలప్ మెంటు అధికార్లు దాదాపు ప్రతిపనికి అనుమతి కొరకు ప్రాజక్టు నిర్వహణాధికార్లపై ఆధారపడి ఉన్నారు ప్రాజక్టు నిర్వహణాధికార్లు ఇతర ముఖ్యమైన పనులలో నిమగ్నులైనందున కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలనుగురించి ఎక్కువశ్రద్ధ వహించడం సాధ్యపడనందున బ్లాకులలో పనులుచురుకుగాను సంతృప్తికరంగానూ జరగడానికి అవకాశంలేదు తెలంగాణా ప్రాంతంలోని ప్రాజక్టు నిర్వహణాధికార్లకు కూడా ఆంధ్ర ప్రాంతంలో వీరితో సమాన స్థాయిగల అధికార్లకు ఉండే అధికారాలులేవు కార్యక్రమాలవిషయంలో కార్య నిర్వహణ వ్యవహారాలను మంజూరుచేయడంలోనూ రికరింగ్ గ్రాంటులను మంజూరుచేయుటలోనూ ఆంధ్ర ప్రాంతంలోని కలక్టర్లకుండే అధికారాలు తెలంగాణా ప్రాంతపు కలక్టర్లకు లేవు ఈవిధంగా తెలంగాణా ప్రాంతంలోని కలక్టర్లు ప్రాజక్టునిర్వహణాధికారులు, బ్లాక్ డెవలప్ మెంటు అధికార్లకు తగునన్ని అధికారాలు ఇవ్వబడనందున అక్కడి సమాజాభివృద్ధి కార్యక్రమాలు కొంతవరకు కుంటుపడుతున్నవి. ఈ పరిస్థితిని నివారించడానికి ఆంధ్ర ప్రాంతంలోని అధికారులకు ప్రస్తుతం ఉన్నఅధికారాలన్నీ తెలంగాణా ప్రాంతపు అధికారులకు కూడా తక్షణమే సంక్రమింపజేయాలని ప్రభుత్వం ఆదేశించింది

## 3 వేల ఎకరాల భూమి పంపకం

హైద్రాబాద్, జూన్ 18

రాష్ట్ర భూదానసమితి ప్రతినిధులలో ఒకరు 3000 ఎకరములభూమి గత నెలలో 600 భూవిహీన కుటుంబములమధ్యపంపిణీచేయబడినట్లుమొన్న తెలియజేశారు ఇందు మూడవ వంతు భూమిహరిజనులకు ఇవ్వబడినది

## బాలికల అపహరించి విక్రయించే వ్యాపారం

### అరెస్టుచేయబడిన ఇద్దరు అనుమానితుల విడుదల

హైద్రాబాద్, జూన్ 18

హైద్రాబాద్ నుండి బాలికలను అపహరించుకొనివెళ్లి పంజాబ్ లో అమ్ముతున్నట్టు చెప్పబడుచున్న రాజమ్మ జానకిబాయి అనుస్త్రీలను నగర మెజిస్ట్రేటు ఆగారెడ్డి నిన్న లెయిలుపైవిడుదలచేసిఉండెను ఈకేసుకు సంబంధించిన మరికొన్ని వివరాలు నేడుతెలియవచ్చాయి

వీరు గతవారంనగరపోలీసుచేఅరెస్టు చేయబడి ఉండిరి పోలీసుల కథనం ప్రకారం ఇక్కడ బాలికల లేవనెత్తుకొనివెళ్ళే ఒక ముఠా పనిచేస్తూ ఉన్నది ఈబాలికలు పంజాబ్‌లో విక్రయింపబడుచున్నారట ఈమధ్య పంజాబ్ పోలీసు అధికారులు కొందరు హైద్రాబాద్‌కు వచ్చి ఈగ్యాంగు విషయమై ఆరాతీయ ప్రారంభించారు జూన్ 12 వ తేదీన అక్బర్ జాబజారులోని ఒక ఇంటిపై పోలీసులు దాడిచేశారు పోలీసులు వస్తున్నారనితెలువగానే తొలి అనుమానితవ్యక్తి డాబాపై భాగంనుండి దుమికి పారిపోప్రయత్నించినది ఆదుముకులో కాళ్లువిరిగి ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడినది ఆమెనుండి రాబట్టబడిన సమాచారం వల్లనే రెండవ నిందితురాలు అరెస్టు చేయబడినది

నగర మెజిస్ట్రేటుముందు పంజాబ్ పోలీసు అధికారులు ఈసమాచారాని ఉంచారు వీరివిషయమై మిగతా దర్యాప్తును పూర్తిచేయుటకు వారిని పంజాబ్‌కు తీసుకొనివెళ్లుటకయి అనుమతి ఇవ్వవలసినదిగా కోరారు నిందితులు ఈలోగా జమానతుపై విడుదలకు దరఖాస్తు పెట్టుకొన్నారు

## వస్త్రాపుబేళ్ల అపహరణ

హైద్రాబాద్, జూన్ 18

దొంగతనం నేరంపై రామ్‌చందర్ అను ఆతనికి నగరమెజిస్ట్రేటు మహ్మద్ అలమ్‌ఖాన్ మూడుసంవత్సరాల కఠిన శిక్షను విధించారు

ప్రాసిక్యూషన్‌వాదం ప్రకారము డిసెంబర్ 12 వ తేదీన ఒక లారీ సర్వీస్ గోదామును పగులగొట్టికొన్ని బేళ్ళ వస్త్రాన్ని అపహరించాడుఈనిందితుడు ఈతనితోగల మరొకడు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుచున్నాడు

## ఆటోమాటిక్ సిగ్నల్స్

### కేంద్రరోడ్ల పరిశోధనా సంస్థ కనిపెట్టిన క్రొత్తవిధానం

కొత్తఢిల్లీ, జూన్ 18

భారతదేశంలోని రోడ్లపై రాకపోకలను ఆటోమాటిక్ సిగ్నల్సు ద్వారా అదుపులో పెట్టడానికి తలపెట్టబడింది న్యూఢిల్లీలోని కేంద్ర రోడ్ల పరిశోధనసంస్థ కనిపెట్టిన క్రొత్త విధానం అమలు జరిపితే యిది సాధ్యమౌతుంది

ఇప్పుడు డ్యూటీలోవున్న పోలీసు కానిస్టేబులు తన వ్యక్తిగత నిర్ణయాల మేరకు రోడ్డుపై రాకపోకలను అదుపులో పెడుతున్నాడు. ఆటోమాటిక్ సిగ్నల్సు పద్ధతి ప్రవేశపెడితే, ఆకుపచ్చ, పసుపుపచ్చ, ఎరుపు సిగ్నల్సు ద్వారా రాకపోకలు అదుపులోకి తీసుకురాబడతాయి

ఇతర దేశాలలో ఉపయోగింపబడుతున్న పద్ధతులు ఈ దేశ పరిస్థితులకు సరిపడవు ప్రయాణ శకటాలలో కొన్ని వడిగా వేళ్ళేవి మరికొన్ని నెమ్మదిగా వెళ్ళేవి అనేక రకాలున్నాయి క్రిక్కిరిసివున్న సందడి ప్రాంతాలలో రాకపోకల నక్రమ నిర్వహణకు ఈ ఆటోమాటిక్ సిగ్నల్సు విశేషంగా తోడ్పడతాయి

## భారీ విద్యుత్ యంత్రాల ప్రాజెక్టు

### సాంకేతికులకు శిక్షణ

కొత్తఢిల్లీ, జూన్ 18

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భారీ విద్యుత్ యంత్రాల ప్రాజెక్టులో శిక్షణశాలనూ, కార్ఖానాను నిర్మించేందుకు 1957 జూన్ 20 వ తేదీన శంకుస్థాపన జరుగుతుంది భోపాల్ నగరానికి నాలుగుమైళ్ల దూరాన యీ ప్రాజెక్టు ప్రాంతంలో యీభవనాలు నిర్మించబడతాయి

ఈనిర్మాణాలకు కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి శంకుస్థాపన జరుపుతారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ కె ఎన్ కట్జూ యీ సందర్భములో ఏర్పాటుచేయబడిన సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

## సాంకేతికవిద్య, శిక్షణశాఖ, ఆంధ్రప్రదేశ్

### రాష్ట్రంలోని పాలిటెక్నిక్స్, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్సులో డిప్లొమా కోర్సులలో ప్రవేశం.

1. ఈ శాఖ ఆధ్వర్యం క్రిందగల విద్యా సంస్థలలో, డిప్లొమా కోర్సులలో ప్రవేశంకొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి ఈ సంస్థలు 1957 జూలై 1వ తేదీన తిరిగి తెరవబడతాయి నిర్ణీత పాఠములపై వ్రాసిన దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జూలై 5వ తేది.

2 ఆంధ్ర ప్రాంతంలో, గూడూరులోని మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతిలోని పాలిటెక్నిక్‌లలో మినహా మిగతా అన్ని సంస్థలలోనూ ప్రవేశంకొరకు దరఖాస్తులను ఆయా సంస్థల ప్రిన్సిపాళ్ళకు దాఖలు చేయవలెను పై రెండు సంస్థలలో ప్రవేశంకొరకు దరఖాస్తులను అనంతపురం ఇంజనీరింగు కళాశాల ప్రిన్సిపాలుకు దాఖలు చేయవలెను. తెలంగాణా ప్రాంతంలో, అన్ని సంస్థలలోనూ ప్రవేశంకొరకు దరఖాస్తులను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక కళాశాల ప్రిన్సిపాలుకు దాఖలు చేయవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారాలను పైన తెలుపబడిన అధికార్లనుంచి పొందవచ్చును. ఒక ఫారం ఖరీదు 50 నయా పైసలు దరఖాస్తు ఫారాలను తెప్పించుకోదలచినవారు 9 అంగుళాలు × 4 అంగుళాల సైజుగల ఒక కవరుపై తమ చిరునామా వ్రాసి 75 నయా పైసల విలువగల తపాలా బిళ్లలను అంటించి పంపవలెను. దరఖాస్తు ఫారముల మూల్యాన్ని మనియార్డరు ద్వారాగాని లేదా ఆయా సంస్థల కౌంటర్ వద్ద నగదుగా గాని చెల్లించవచ్చును మనియార్డరుద్వారా పంపినట్లయితే మనియార్డరు రశీదును దరఖాస్తు ఫారాన్ని కోరుతూ వ్రాయబడిన ఉత్తరమవలెను. తపాలా స్టాంపులు, తపాలా బిళ్ళలు స్వీకరించబడవు

పై పద్ధతులను పాటింపకుండా దరఖాస్తు ఫారాలను కోరుతూ జాబులు వ్రాయవారికి అవి పంపబడవు చెల్లించబడిన దరఖాస్తు ఫారం కొలవి పరిస్థితిలోనూ వాపసు చేయబడదు

3 విద్యా సంస్థల పేర్లు, వాటిలోగల కోర్సులు, కోర్సులలో ప్రవేశంకొరకు నిర్ణయించబడిన విద్యాయోగ్యతల వివరాలు.-

## (అ) ఆంధ్ర ప్రాంతం

(1) ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడ.
- (అ) ఆటొమొబైల్ ఇంజనీరింగ్ (3 సం॥రాలు)
- (ఆ) సివిల్ ఇంజనీరింగ్ (3 సం॥రాలు)
- (ఇ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ,,
- (ఈ) ఫిషరీస్ టెక్నాలజీ నావిగేషన్ ,,
- (ఉ) మెకానికల్ ఇంజనీరింగ్ ,,
- (ఊ) రేడియో ఇంజనీరింగు ,,

(2) ఉయ్యూరుపాలిటెక్నిక్, ఉయ్యూరు
- (అ) సివిల్ ఇంజనీరింగ్ ,,

(3) విశాఖపట్నం పాలిటెక్నిక్ విశాఖపట్నం
- (అ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ,,

(4) తిరుపతి పాలిటెక్నిక్ తిరుపతి
- (ఇ) మెకానికల్ ఇంజనీరింగ్ ,,

(5) అనుబంధ పాలిటెక్నిక్, ఇంజనీరింగు కళాశాల కాకినాడ
- (ఈ) మైనింగ్ ఇంజనీరింగ్

(6) అనుబంధ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాల, అనంతపురము. మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ గూడూరు.

కోర్సులలో ప్రవేశానికి విద్యాయోగ్యతలు -

(అ) ఆటొమొబైల్ ఇంజనీరింగు. (అ) సివిల్ ఇంజనీరింగు (ఇ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగు (ఈ) మెకానికల్ ఇంజనీరింగు.

(అ) 1950 వ సం. లో గాని లేక అంతకంటె పూర్వంగాని ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే, వారు లెక్కలు, భౌతిక శాస్త్రం లేక రసాయన శాస్త్రం విచ్ఛికంగా ఎస్. ఎస్ ఎల్. సి. పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులకు లేదా పబ్లిక్ సర్వీసుకు అర్హత కలిగివుండవలెను.

లేక

(అ) 1951 వ సం. లో ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సులో లేదా ప్రీటెక్నలాజికల్ కోర్సులో ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలో కృతార్థులై, యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశానికి అర్హత కలిగి ఉండవలెను.

లేక

(ఇ) 1952 వ సం. లో గాని లేక ఆ తరువాత గాని ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్షలోఉత్తీర్ణులైనట్లయితే వారు కంపోజిట్ మెథమేటిక్స్‌లో ఎకడమిక్ కోర్సు తీసుకొని గాని లేక విభాగించబడిన కోర్సుల క్రింద ఇంజనీరింగ్‌లో ప్రీటెక్నలాజికల్ కోర్సు తీసుకొనిగాని ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్షలో కృతార్థులై, యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశం కొరకు అర్హత కలిగి వుండవలెను.

(ఎ) ఫిషరీస్ టెక్నాలజీ, నావిగేషన్. (అ) 1950 వ సం. లో గాని లేక అంతకంటె పూర్వంగాని ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం లేక జంతుశాస్త్రం విచ్ఛికంగా ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో కృతార్థులై, యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత కలిగి వుండవలెను.

లేదా

(అ) 1951 వ సం. లో ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సులో లేదా ప్రీటెక్నలాజికల్ కోర్సులో ఎస్- ఎస్- ఎల్- సి పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశానికి అర్హత కలిగి ఉండవలెను.

లేదా

(ఇ) 1952 వ సం. లో గాని లేక ఆ తరువాత గాని ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సులో గాని లేదా జనరల్ లేక, కంపోజిట్ మెథమేటిక్స్ లలో ఏదైనా ఒక దానితో ప్రీటెక్నలాజికల్ కోర్సుతో గాని ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశం కొరకు అర్హత కలిగి ఉండవలెను.

(ఈ) మైనింగ్ ఇంజనీరింగ్

కోర్సులలో ప్రవేశానికి విద్యాయోగ్యతలు -

(అ) ఆటొమొబైల్ ఇంజనీరింగు. (ఆ) సివిల్ ఇంజనీరింగు (ఇ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగు (ఈ) మెకానికల్ ఇంజనీరింగ్. (ఉ) రేడియో ఇంజనీరింగ్ (ఊ) మైనింగ్ ఇంజనీరింగ్

(అ) 1950 వ సం. లో గాని లేక అంతకంటె పూర్వంగాని ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం లేక జంతుశాస్త్రం విచ్ఛికంగా ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో కృతార్థులై, యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత కలిగి వుండవలెను.

లేదా

(అ) 1951 వ సం. లో ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సులో లేదా ప్రీటెక్నలాజికల్ కోర్సులో ఎస్- ఎస్- ఎల్- సి పరీక్షలో కృతార్థులై, యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశానికి అర్హత కలిగి ఉండవలెను.

లేదా

(ఇ) 1952 వ సం. లో గాని లేక ఆ తరువాత గాని ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సులో గాని లేదా జనరల్ లేక, కంపోజిట్ మెథమేటిక్స్ లలో ఏదైనా ఒక దానితో ప్రీటెక్నలాజికల్ కోర్సుతో గాని ఎస్- ఎస్- ఎల్- సి- పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశం కొరకు అర్హత కలిగి ఉండవలెను.

## హైద్రాబాద్ రాష్ట్ర దళితజాతి సంఘం

### అనన్య ఆరోపణల ఖండన

హైద్రాబాదు, జూన్ 18

పై సంస్థను గూర్చి ఇటీవల ఒక స్థానిక పత్రికలో వచ్చిన విమర్శపై దీని అధ్యక్షులు డి. రాజయ్య ఎం పి ప్రధాన కార్యదర్శి వి. రామారావు ఎం ఎల్. ఎ ఇలా తెలుపుచున్నారు -

ఎం బి రావు వి పి స్వామి గారలు చేసిన విమర్శలో తగుబలము లేదు వారు ఈ సంస్థ సభ్యులు కారు. వారి ఆరోపణ లన్నియు అనన్యములే దళిత జాతి సంఘం మంచిగా పనిచేస్తున్నది దాని కార్యక్రమాల తెలియగోరువారు సంఘమునకువచ్చి వివరముల తెలుసుకొనవచ్చును

తెలంగాణా ప్రాంత హరిజనుల సమస్యల పరిష్కరించుట సాంఘిక ఆర్థిక అభివృద్ధికృషిచేయుటస్కాలర్ షిప్‌ల ప్రదానం నిరుద్యోగ పరిష్కారం, అస్పృశ్యతా నివారణ పరాంతర వివాహాలు చేయుట మున్నగునవి దీని ప్రధాన కార్యక్రమములు

కేరళ గవర్నర్ శ్రీ రామకృష్ణారావుగారు మంత్రులు కె వి రంగారెడ్డి కె వి నరసింగరావు వి- బి- రాజు గారలు స్వామి రామానంద తీర్థ ఈ సంస్థ కార్యక్రమాల పలుమారులు ప్రశంసించినారు. సాంఘిక సంక్షేమ మంత్రి డి సంజీవయ్య ఈ సంస్థ కార్యక్రమాల పరికించారు తమ పూర్తి సహకారమునకు హామీ ఇచ్చారు. ఎమ్. లక్ష్మణ ఎం ఎల్-ఏ, శంకర్ దేవ్ ఎం. డి రాజయ్య ఎం-పి- సంఘ అభివృద్ధికొరకు కృషిచేశారు దీనిఅధ్యక్షులు

## బొంబాయి దోపిడీ

### దొంగలు ఉపయోగించినకారు పట్టుబడి

బొంబాయి, జూన్ 18

నిన్న పట్టపగలు బొంబాయి పిరిమిల్క్ కాలనీవద్ద జరిగిన దోపిడీకి సంబంధించిన నలుగురు దొంగలు ఉపయోగించిన కారును బొంబాయి పోలీసులు నేడు కనుగొన్నారు. కాని దొంగలు యింకా దొరకలేదు-

ఆ కారు పార్సీబజార్ వీధిలో విడవబడిఉంది- నిన్నటి దోపిడీలో జరుపాల వాహనపు డ్రైవరును, సూరా గార్డును గాయపరిచి రు 14,500 లు తీసుకొని పరారి కావడం పాఠకులకు విదితమే-

గౌరవ డి- రాజయ్యగారు నల్లగొండ నుండి పోటీచేసి ఎం పి-గా నెగ్గారు ఇంకా దీనికార్యకర్తలు వి- రామారావు, ఎం- లక్ష్మయ్య, టి-ఎన్- సదాలక్ష్మి, జి వెంకట స్వామి గోకా రామలింగం, ఐటి రాజారాం వగైరాలు ఎన్నికల్లోనెగ్గారు ఇందువల్ల ఈ సంఘం ప్రజావిశ్వాసాన్ని చూరగొన్నదిలేదని గ్రహించవలసును. వర్కింగ్ కమిటీలోగల కర్ణాటక, మహారాష్ట్ర సభ్యులనూర్చి వారిని తీసివేయుటకు నిర్ణయించబడినది- తెలంగాణా ఆంధ్రసంఘాలు లీనము, రెండు విభాగాలు ఈ ప్రాంతముల దళిత జాతీయుల ప్రయోజనాలరక్షణకు ఏర్పడిన తర్వాత. గ్రామసభ్యులు చేర్చుకొనబడగలరు అస్పృశ్యతా నివారణ నిధినుండి తమకుకడబ్బు కావలెనని ప్రయత్నము చేసి విఫలురయి, కొందరు ఈ సంస్థపై అసత్యారోపణ చేయుటకు పూనుకొన్నారే కాని వారి ప్రకటనలోఏంటి సత్యము లేదు

## ప్రకటన

హైద్రాబాదు లోని పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాలలో ప్రవేశం కొరకు ముల్కీ (తెలంగాణా నివాసులు) లైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి జీవనశాస్త్రం, రసాయనశాస్త్రం, (మెడికల్ గ్రూప్) తీసుకొని ఇంటర్మీడియెటు ఆర్ట్స్ సైన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ కోర్సులో ప్రవేశం లభించగలదు అయితే సైన్స్ సబ్జెక్ట్స్‌లో మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సులో ప్రవేశంకొరకు దరఖాస్తులు పెట్టుటకు అర్హులు కోర్సు రెండు సంవత్సరాలది అభ్యర్థుల వయస్సు 1-7-1957 నాటికి 22 సంవత్సరాలకు మించిగాని లేక 1-7-1957 నాటికి 17 సంవత్సరాలకు తక్కువగాని వున్నట్లయితే వారు దరఖాస్తులు పెట్టుటకు అర్హులుకాదు

దరఖాస్తు ఫారాలను, పశువైద్యశాస్త్రం, పశుపోషణ పాఠశాల (పశువైద్యశాల, సీతారామ్‌పేట, హైద్రాబాదు-దక్కన్) ప్రిన్సిపాలు నుంచి రు అణాలను మనియార్డరు కోపనుద్వారా చెల్లించి పొందవచ్చును అభ్యర్థులు, 9 అంగుళాలు × 4 అంగుళాల సైజుగల కవరుపై తమ చిరునామా వ్రాసి తపాలా బిళ్లలు అంటించి పంపవలెను నిర్ణీతఫారములపై వ్రాసిన దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జూలై 6 వ తేది -

ఈ రెండు సంవత్సరాల శిక్షణను విజయవంతంగా పూర్తిచేయు అభ్యర్థులు పశుపోషణ, మత్స్యశాఖలో రూ 60-9-120 ల వేతనంపై నియమించబడుటకు అర్హులగుదురు అయితే ప్రారంభవేతనం బహుశా హెచ్చించబడవచ్చును

(సం) ప్రిన్సిపాలు
పశువైద్యశాస్త్రం, పశుపోషణ పాఠశాల,
హైద్రాబాదు-(దక్కన్)

## ఉస్మానియా జనరల్ ఆస్పత్రి హైద్రాబాదు.

ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2 గం॥ నుండి సాయంత్రము 4 గంటలవరకు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో రొమ్ము జబ్బుల చికిత్సా కేంద్రం వైద్య చికిత్స, శస్త్ర చికిత్స - నిర్వహింపబడుతుందని ఇందు మూలముగా ప్రజలకు తెలియజేయడమైనది దీనిని డాక్టర్లు శ్రీయుతులు బాజి, బి కె నాయక్ ఎస్, ఆర్ వి స్వామి గార్లు నిర్వహిస్తారు

రొమ్ము వ్యాధులకు చికిత్సగాని, వైద్యసలహా గాని పొంద గోరే వారు నిర్ణయింపబడిన రోజున నిర్ణీత సమయములలో యీ కేంద్రానికి వచ్చి చికిత్స సలహాలు పొందవచ్చును

సం॥
సూపరింటెండెంటు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి

శివ భాగం క్రింద లెక్కలు ఖాతిక శాస్త్రం, రసా[illegible] ఇంటర్మీడియేట్ పరీక్షలో కృతార్థులైన అభ్యర్థులకు ఎడి[illegible] లో పోటీ ఇవ్వబడుతుంది.

4. వయస్సు - పరిమితి:-

అభ్యర్థుల వయస్సు 1 7-1957 [illegible] ఎక్కువ, 21 సంవత్సరాలకంటె తక్కువ [illegible] జాతులు, కొండజాతులు, వెనుకబడిన తరగతు[illegible] గరిష